25-6-2002 --- 7.30 పి.ఎమ్ -- 9 పి.ఎమ్

గురుసత్తా పరస్పర సంబంధం

(చాప్టర్ నెం 12)

ఓం......... ఓం......... ఓం.........

గురుః బ్రహ్మ గురుః విష్ణుః గురుదేవో మహేశ్వరః - గురు సాక్షాత్ పరంబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః

అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరం - యత్పదం దర్శితంయేన తస్మై శ్రీ గురవే నమః

ఏకైక అఖండ గురుసత్తా బొమ్మని జాగ్రత్తగా గమనించండి.

తీర్థక్షేత్రాలలో జగజ్జనని మహాయోగేశ్వరీ దేవి యొక్క శక్తి ప్రసరితమౌతూ వుంటుంది. ప్రతీ తీర్థక్షేత్రము కూడా భగవంతుడి యొక్క శక్తి, ఈ యోగమాయా శక్తి లేకపోతే పని చేయదు. అందుకే కంసుడి వధకు ముందు, కృష్ణుడి యొక్క అవతారం కంటే ముందు కూడా ఈ యోగమాయ అంతరిక్షంలో స్థాపితమౌంతుంది. ఆ యోగమాయ అంతరిక్షంలో ఉన్నప్పుడు, దాన్ని ఉపయోగించుకుని కృష్ణుడు తన చమత్కారాలన్నీ చేసాడు. మళ్లీ అదే శక్తిని 1924-1926 ప్రాంతాలలో నవంబర్ 24వ తారీఖున అరవిందుల వారు తిరిగి అంతరిక్షంలో మనందరి కోసము ప్రతిష్టించారు. అంటే అర్థం ఏమిటి? యోగమాయ శకిత ఎప్పుడెప్పుడు అంతరిక్షంలో ప్రతిష్టతమౌతుందో, అప్పుడుప్పుడు అవతార ప్రాకటిత్యము దగ్గర పడినది అని అర్థము. కృష్ణుడు పుట్టడానికి ముందు యోగమాయ పుట్టింది. అంచేత భారతీయులమైన మనము దీనిని గమనించుకోవాలి. చాలా స్పష్టంగా అరవిందుల వారు రాస్తారు అది. ఇది రాసే ముందు ఇంకో విచిత్రమైన సంఘటన జరిగింది అరవిందుల వారి జీవితంలో. ముందు ఆయనకు యోగము, ఆత్మ, దైవీ శక్తి వాటి మీద నమ్మకము లేదు. కానీ భారతదేశానికి స్వాతంత్ర్యము రావాలి అనేటటువంటి కోరిక మాత్రము ఆయనకి చాలా తీవ్రంగా ఉండేది. అప్పుడాయన ఈ టెర్రరిస్టులు ఆ కాలంలో ఎవరు? భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, ఆ గ్రూపుతో కలిసారు. ఆ గ్రూపుని కలిసి ఒక బాంబ్ కేసులో ఇరుక్కున్నారు ఆయన. ఆయన, ఇంకా ముగ్గురు. అంటే రెడ్ హాండెడ్‌గా పట్టుబడ్డారు. ఇరుక్కోవడం అంటే, ఎవరూ ఇరికించలేదు. ఈయన ఉన్నాడు అందులో. ముగ్గురిని ఉరి తీసేయండి అని డెసిషన్ వస్తుంది. పూర్వకాలంలో దానికి సిద్ధపడి చేసేవారు కానీ మాకు పేరు వస్తుందని చేసే వాళ్లు కాదు. వాళ్లకి తెలుసు చచ్చిపోతామని. వాళ్లకోరిక కూడా చచ్చిపోవాలనే. భగత్‌సింగ్ అయితే మొత్తుకునే వాడట, నన్ను విడిపించడానికి మీరు ప్రయత్నం చేయవద్దు అని. నేను కనక ఉరిశిక్ష వేయబడితే, ఖచ్చితంగా ఇంకా అనేక మంది భగత్‌సింగులు పుట్టుకు వస్తారు. అంచేత నాకు ఉరిశిక్ష తప్పించడానికి ప్రయత్నం చేయద్దు అని మహాత్మాగాంధీకి మొత్తుకున్నాడు. అలాగే ఈయన కూడా, అదే కోవకు చెందిన వాడు అరవిందో. ఇంక మూడు రోజులలో ఉరిశిక్ష పడుతుంది, గ్యారెంటీ. సరే, ఆనందంగా పడుకున్నారు. ఇంతలో ఒక గొంతుక వినిపించింది అరవిందుల వారికి. "వాసుదేవ సర్వమితి సమహత్మానుదుర్లభః " అని భగవద్గీత 5వ అధ్యాయంలోని శ్లోకం అనుకుంటా. అంటే " ఆ వాసుదేవుడే అన్నీ చోట్లా ఉన్నాడు, అని తెలుసుకునేటటువంటి మహాత్ముడు దుర్లభి, కాదు సుదుర్లభము. కష్టమే కాదు, చాలచాలా కష్టము అన్నాడు. అని వివేకానందుని గొంతుక ఆయనకు చెప్పింది. దాన్ని ఎలా సాధన చేసుకోవాలో, ఆ సాధన ఇదే. "వాసుదేవ సర్వమితి సమహత్మానుదుర్లభః " అనే అనుభూతి మీకు రావాలి అంటే మీరు ఏమి చేయాలి.

"సమంకాయం శిరోగ్రీవం ధారయన్ అచలం స్థిరః సంప్రేక్ష్యనాసికాగ్రం స్థ్వం దిశశ్చ నవలోకయన్" చేసుకో నాయనా అంది, అరవిందుల వారికి వివేకానందుల వారి గొంతుక. మొదలు పెట్టేసాడు. చావు ఇంక వుంది. ఇంక చేసేది ఏముంది, ఇదే పని. మనకయితే చాలా సమయం ఉంది చచ్చిపోవడానికి. మనం ఎన్ని పనులు చేసుకోవచ్చు ఈ లోపల. ఈ సాధన చేసుకోవడానికి ముందు ఎంత వినచ్చు. కావల్సినంత సమయం ఉంది పాపం. అరవిందులవారికి సమయం లేఉ పాపం అంచేత, ఆయన రాత్రి 11గంటలకి ఎప్పుడో మొదలు పెట్టాడు. రెండో రోజు పొద్దున నుంచి ఆయనకి విచిత్రమైన అనుభూతి, జైలు ఊచలే కృష్ణుడు, సెంట్రీలో కృష్ణుడు కనిపించడం మొదలు పెట్టాడు. వీళ్లని నిత్యకృత్యాలకి తీసుకువెళ్లడానికి కొంతమంది వస్తారు. వాళ్లలో కృష్ణుడు కనిపించడం మొదలు పెట్టాడు. ఆ నీటి పాత్రలో కూడా. కళ్లు నులుముకున్నాట్ట, ఏమిటీ గందరగోళం అంతా అని. అంటే మళ్లా వివేకానందుల వారి గొంతుల అతనికి రాజయోగము భోదించింది. సాంఖ్యయోగము బోధించినది. రకరకాలయినటువంటి బోధలు ఆ రెండు మూడు రోజులలోనే జరిగిపోయాయి ఆయనకి. జరిగిన తర్వాత, 3వ రోజు తీసుకువెళ్లారు కోర్టుకి. ఫలానా రోజు ఉరి తీయాలి అని డేట్ వస్తుంది అక్కడ. కానీ అక్కడకు వెళ్లినా ఆయనకి ఆ జడ్జి కూడా కృష్ణుడులాగే కనిపిస్తున్నాడు ఆయనకి. కూర్చున్నటువంటి దర్శకులలో కృష్ణుడు కనిపిస్తున్నాడు ఆయనకి. "కారాగారే గృహానే" అని జైలులో జరిగిన సంఘటనలన్నీ పబ్లిక్‌గా చెప్పుకున్నాడాయన. ప్రతీ చోట కృష్ణుడే. తమాషాగా ఈయనకి తప్ప

మిగితా ఇద్దరికి ఉరిశిక్ష పడింది. ఈయన్ని ఎందుకో వదిలేసారు. "యం లబ్ధ్వా చావరం లాభం మన్యతే నాధికం తతః యస్మిన& స్థితో నదుఃఖేన గురుణాపి విచాల్యతే" కి ఇది ఒక అద్భుతమైన ఉదాహరణ. మీరు ఎవేవో ఆలోచిస్తారు. ఏదేదో అయిపోతుంది అనుకుంటారు. బెంగలు పెట్టేసుకుంటారు. మేమెంతలా ఆలోచిస్తున్నామో అసలు మీకేం తెలుసు? అసలు మా బుర్రలే కనక మీ బుర్ర అయి వుంటే, మీ బుర్ర పగిలి పోయి వుండేది, మీకసలు ఏమి భాధ్యతలు తెలియవు కనక. అసలు మీరేమన్నా జీవిస్తే కదా. మేమంతా జీవించేస్తున్నాము అని అనుకుంటున్నారు కదా. చావబోయే వాడు, ఇది చేసుకుంటే బతికి బయట పడ్డాడు. బతికి బయట పడలేదు, మహాయోగి అయ్యాడు. ఈనాటికి ఆయన పేరు చెప్పుకుంటారు, దేశవిదేశాలకి వెళ్లి అరవిందుల వారి గురించి. మీ గురించి, మా గురి,చి ఎవడూ చెప్పుకోడు గ్యారెంటీగా, ఒకవేళ చెప్పుకున్నా, నా అప్పు ఎగ్గొట్టాడు, నాకంత ఇవ్వాల్సి ఉంది, ఇవ్వలేదు అని చెప్పుకుంటాడు తప్ప, ఒక భక్తితో, ఆర్తితో నా జీవితానికి మార్గదర్శనము చేసాడు అని చెప్పుకోము కానీ, సాధన ఇదే. మెథడ్ ఇదే. "సమం కాయం........" బయటకు వచ్చిన తర్వాత ఇప్పుడు అరవిందుల వారిలో అంతఃమధనం ప్రారంభం అయ్యింది. భారతదేశానికి స్వాతంత్ర్యము రావాలి అనేది కోరిక, ఆ కోరిక ఆయనకేమీ తగ్గలేదు. కోరిక అలాగే ఉంది కానీ ఏ దారి, శ్వాస మీద దృష్టి మీరు పెట్టగానే ఆ విదేశీక్రూరుడు, శాసకుడు ఈయనకి కృష్ణుడులా కనిపించడం మొదలు పెట్టారు. ఆ విదేశీ సెంట్రీ, ఆ జైలు యొక్క కటకటాలు ఈయనకి కృష్ణుడులా కనిపిస్తే ఇప్పుడు వాళ్లని దేశంలోంచి గెంటేయాలా, వద్దా అని ప్రశ్న ఈయనకి. ఏం చేయాలి? కృష్ణుడిని గెంటాలా వద్దా? అర్ధం కాలేదు ఈయనకి. ఇంత వరకూ తీసుకొచ్చిన వాడే దారి చూపించాలి. ఇంతవరకూ ఎవరు తీసుకువచ్చారు ఆయన్ని. ఎవరి పేరు చెప్పాను? వివేకానందుడి యొక్క గొంతుక తీసుకువచ్చింది. అంచేత మళ్లీ అక్కడ అడిగాడు. ఇది బాబు, నన్నేం చేయమంటావు? నేను ఏమి చేసానో అది చెయ్యి నువ్వ అన్నాడు అయన. "ఏ గురువు అయినా నేను చెప్పింది చేయమనడు, నేను ఏమి జీవించానో, ఎలా జీవించానో నవ్వు చూడు నాయనా, నువ్వు అలా జీవించు" అంటాడు. వివేకానంద ఎలా జీవించాడు? భారతీయ అధ్యాత్మికతకు ప్రతినిధి అతడు. భారతీయ జీవిత విధానానికి ప్రతినిధి అతను. ఏమిటి భారతీయ జీవిత విధానము? శక్తిమంతులుగా జీవించడము. బలహీనులుగా జీవించేటటువంటి పరిస్థితే రాదు, భారతీయ వ్యక్తులకు, అసలు పిరికితనము అనేది భారతీయులకు తెలీదు. అసలు భరతుడు అనేటటువంటి భారతదేశము పేరు ఎవరివల్లవచ్చింది. సింహాలతో అడుకునేవాడు చిన్నప్పుడు, భరతుడు తెలుసుకదా! భరతుడు, ఎవరి పేరు అయితే ఇది మనం భారతదేశం అని చెప్తామో, అతను చిన్నపిల్లాడుగా ఉండేప్పుడు సింహాలతో ఆడుకునే వాడు. ఆ సామర్థ్యం మనలో ఉంది. ఇప్పుడు ఒక చిన్న సంఘటన జరిగితే మన తలలు గందరగోళం అయిపోతాయి.

గీత - 1వ అధ్యాయము - 30వ శ్లోకము.

కృష్ణుడు చెప్తున్నాడు అర్జునుని యుద్ధం చేయమని. అనేసరికల్లా అంత పెద్ద వీరాధివీరుడికి ఏమి వస్తుంది. చేతులు వణుకుతున్నాయి, చెమటలు పడుతున్నాయి. మీకు జీవితాలలో అసలు ఏ సంఘటన వచ్చినా వణుకు వచ్చేస్తుందాయే. అది మీకు సంబంధించినది కాదు, మీకు తెలుసు దానికి మీరు ఏమీ చేయలేరని, మీ చేతిలో ఏమీ లేదని, అయినా వణికి పోతారు. ఇంత బలహీనులేంటో? భారతదేశములో అది గమనించాడు అరవిందో, వివేకానంద కూడా. చెప్పాడు ఎవరూ నా మాట వినడం లేదు, నువ్వు కూడా నా మాట ఎందుకు విన్నావు, జైల్లో ఉన్నావు కనక. అది కూడా ఎందుకు? చచ్చిపోతున్నాము కనక. ఇంక నీకు ఏ గతి లేదని తెలిసాక, నా గొంతు విన్నావు నీవు. అలాంటి పరిస్థితులకి భారతీయుల్ని తీసుకురావాలి కనుక నా అదృష్టవశాత్తు నువ్వు జైల్లో పడ్డావు. ఇప్పుడు నేను చెప్పింది జాగ్రత్తగా విను. శక్తిని సాధించాలి. ఎలాంటి శక్తి? ఏ అస్త్రశస్త్రాలు మీద వేసినా కూడా, చలించకుండా ఉండాలి. "యస్మిన్ స్థితే....విశ్వామిత్రుడు దిక్‌బలం ---- క్షత్రియబలం వేస్టు, వేస్టు అన్నాడు బ్రహ్మతేజము ఓహో ఆహో అన్నాడు.ఎంచేత ఈయనగారు వేటాడి అలసిపోయి ఉన్నాడు. ఆ స్థలం యొక్క రాజు అడవికి వచ్చాడు. వెనక పరిచారికలు ఉండిపోయారు. ఇతను ముందుకి వెళ్లిపోయాడు. ప్రమాదవశాత్తు వశిష్ట ఆశ్రమానికి వెళ్లిపోయాడు. వెళ్లి దాహం అన్నాడు. నీళ్ళు కాదు నాయనా, భోజనము కూడా చేయ్యి అన్నారు వశిష్టులవారు. ఏంతైనా రాజు కదా, ముందు తన వెనక వాళ్లకి పెట్టకుండా తను తినడు. అంచేత నాతోపాటు పరివారం ఉందండి. ముందు వాళ్ళు తిన్నాక కదా నేను తినాలి అన్నారు విశ్వామిత్రులవారు. వాళ్లని కూడా పిలవమన్నారు. ఆయనతో పాటు 64,000 మంది ఉన్నారు. అందరికి ఎలా భోజనం ఎలా పెడతావు అని ఒక నవ్వు నవ్వాడు. అయినా సరే ఏంతమందైనా భోజనం పెడతాను రమ్మన్నారు. ఇదే మాజిక్ ఈ కాలంలో మొన్న ఈ మధ్య ఒకేసారి, ఒకే పంక్తిలో లక్ష ఇరవై ఐదు వేల మంది వచ్చారు. బందరు దగ్గర పెద్ద ముత్తైదు వచ్చారు. ఆ శక్తి ఇప్పుడు కూడా వుంది. అందుకే నేను ఆ ఉదాహరణ ఇచ్చింది. అప్పుడేదో వశిష్టుడు చేసాడు. మీరా భ్రమలో ఉండకండి. అంత అద్భుతమైనటువంటి వ్యక్తులు ఇప్పుడు కూడా ఉన్నారు. లక్ష్మణ యతీంద్రుల వారని మొన్న నేను ఆశ్రమానికి వెళ్లాను. ఎలా పెట్టావు? అని అన్నాడు. నా దగ్గర ఆవు ఉంది. కామధేనువు ఉంది. దాని వల్ల పెట్టేసాను అన్నాడు. నీ దగ్గర ఉండకూడదు అది, ఇలాంటి వస్తువులు రాజు దగ్గర

ఉండాలి. నువ్వు ఒకసారి నేను వస్తే పెట్టావు. నా దగ్గరకు ఎప్పుడూ వ్యక్తులు వస్తూ ఉంటారు. అక్కడ కూడా మీరు విశ్వామిత్రుని యొక్క బుద్ధిలో మీకు, ఆ రాచరికపు వ్యవస్థలో అహంకారము కాదది. ఈర్ష్య కాదు. ఏ వస్తువు ఎవరి దగ్గర ఉండాలి అంటే, శమంతకమణి ఎవరి దగ్గర ఉండాలి అంటే వాడి దగ్గర ఉండకూడదు అంటాడు కృష్ణుడు కూడా. రాజు దగ్గర ఉండాలి శమంతకమణి. అంతే తప్ప ఒక వ్యక్తి దగ్గర అంత శక్తి ఉండకూడదు. ఒక వ్యక్తి దగ్గర అంత శక్తి ఉండకూడదు. ఒక వ్యక్తి దగ్గర అంత శక్తి ఉంటే వాడు ఖచ్చితంగా రాజునే ఎదిరిస్తాడు. రేపు ఎప్పుడో, ఇవాళ వాడికి ఆ మనసు రాకపోవచ్చు. అంచేత ఆ భారతీయ ఆధ్యాత్మిక దృష్టిని అర్థం చేసుకోండి. అక్కడ విశ్వామిత్రుడు ఏమీ తప్పు చేయలేదు. అడగడంలో, కానీ విశ్వామిత్రుడు తప్పు ఎక్కడ చేసాడంటే అది ఏదో చేత్తో పట్టుకుపోయే ఆవు అనుకున్నాడు. వచ్చిన గొడవ అది. పాపం అతనికిలేదు లెక్క పెట్టడం. ఈయనకి 64,000 మంది అంటే ఏమిటో తెలియదు అనుకున్నాడు. తప్పు. అతను ఆవు అంటే ఏ ఆవో తెలీలేదు అతనికి. ఆవు అంటే సూర్యుడి యొక్క కిరణాలు. పతంజలి యోగసూత్రాలలో ఈ విభూది పాదము వస్తుంది మీకు. అందులో మీరు కూడా ఇదంతా నేర్చుకోవచ్చు. చేయవచ్చు. కానీ ఆ పుస్తకాన్ని మేము చదవము కదా! మేము అడుక్కుతినాలి కదా! మేము డబ్బులెలా సంపాదించాలి? ఎవరైనా మాకు ఇస్తే బిచ్చంగా ఉద్యోగం పేరిట ఆ డబ్బు మేము తింటాము తప్ప ఇలా ఎలా తింటాము? నా పిల్లలను అసలు తిననివ్వను. నేను అడుక్కుతింటూంటే, నా పిల్లలు అడుక్కుతినే వాళ్లుగా ఉండాలి తప్ప మన మనస్తత్వం అది. మీరు ఆలోచించుకోండి. మీరు అది చేస్తున్నారో లేదో? ఇది నేర్పండి వాళ్లకి. ఇది పతంజలి యోగసూత్రాలు అదే సురభి అంటే, కామధేను అంటేను, సూర్యకిరణాలు అంటేను. ఈ విభూది పాదం అంతా. అందులో మూడవ పాదంలో వస్తుంది. నేను చెప్తున్నది అంతాను. అంచేత నాకిచ్చేయండి అంటే తీసుకుని పో అన్నాడు. వశిష్టుడు వద్దనలేదు. ఎందుకంటే, నువ్వు ఏమి తీసుకుని పోతావు? విద్యను ఎలా తీసుకుని పోతావు? ఎలా తీసుకు పోతావు అంటే ఆయనకి అర్థం కాక కోపం వచ్చి అస్త్రాలు, శస్త్రాలు అన్నీ వేయడం మొదలు పెట్టాడు. ఈయన బ్రహ్మదండం ఎత్తి పట్టుకుని నిలబడ్డాడు. వేసుకో అస్త్రాలు, శస్త్రాలు. ఏవీ పని చేయలేదు. అప్పుడా మాటంటాడు. క్షత్రియ బలమెందుకు? ఆ బ్రాహ్మిన్, వీడి మంత్రబలం ముందు థిక్ థిక్ అని ఇక మొదలు పెడతాడు తపస్సు. అది గుర్తుకువచ్చింది అరవిందోకి. అదే చెప్పాడు. వివేకానంద అరవిందోకి. ఆ శక్తి కనక మనం సంపాదించుకోగలిగితే అమరత్వం కనక మనం సంపాదించగలిగితే భారతదేశమునకు అందచేయగలిగితే, భారతదేశం స్వాతంత్ర్యం అయిపోతుంది. అప్పుడు మొదలు పెట్టాడు. 1926 నవంబరు 24వ తేదీన ఆయన ప్రకటించాడు. అమరత్వాన్ని నేను స్థాపించేసాను అని. పతంజలి యోగసూత్రాల పుస్తకాలు ఉన్నాయి, నువ్వు చదివితే కదా నీకు ఉపయోగపడేది. అలాగే అసలు అరవిందో ఆ అమరత్వాన్ని ఏమి స్థాపించాడు, ఎలా స్థాపించాడు? అనేది అరవిందో రాసినటువంటి ఓ పుస్తకాన్ని తీస్తే అర్థం అవుతుంది. కానీ ప్రకృతికి అర్థం అవుతుంది. ఎప్పుడెప్పుడు అలాంటి సంఘటనలు జరిగినా దానికి ప్రకృతి ప్రతిస్పందిస్తుంది. నవంబరు 24న ఆయన ప్రకటించాడు. నవంబరు 23న, ఒక సంఘటన జరిగింది. సత్యసాయి అవతరణ అంటే అరవిందో సాధన యొక్క పరాకాష్ఠ సత్యసాయి అవతరణ. అంచేత చేతిలో పట్టుకోమన్నాను ఐ.డి. కార్డులు అందుకు. అరవిందో బొమ్మ వుంది, దానికిందన సత్యసాయి బొమ్మ వుంది. లింకులు అవంతా కూడా. అంచేత అరవిందో సత్యసాయి వేరు వేరు కాదు. అరవిందో యొక్క తపస్సు యొక్క ఫలితం సత్యసాయి. కానీ అరవిందోకి, మార్గదర్శనం చేసింది వివేకానందుడు. కానీ వివేకానందునికి మార్గదర్శనం చేసింది ఎవరు? ఆ పక్కనే రామకృష్ణ పరమహంస బొమ్మ ఉంది. మరిందులో మనం రామకృష్ణ పరమహంసని ప్రార్థన చేయడం ఎలా? అరవిందోని ప్రార్థన చేయడం ఎలా? సత్యసాయిని ప్రార్థన చేయడం ఎలా? వీరి ఎవరిని మనం ప్రార్థన చేయనక్కరలేదు. వాళ్లు ఏ జీవితవిధానాన్ని నేర్పారో, ఆ జీవిత విధానాన్ని పాటించండి. లింకు చెప్తున్నాను. అర్థం అవుతోందా. మనం ఎందుకు షిరిడిలో కూర్చుని ఆ బొమ్మ మీ చేతిలో ఎందుకు పెట్టమన్నాను? దాన్ని మీరు గమనించుకుని మీ జీవితాన్ని దాని ప్రకారం మలచుకోవాలి మీరు. సత్యసాయి అవతరణ జరిగింది. ఐదారు సంవత్సరాలు గడిచిపోయాయి.బాలుడు మెల్లి మెల్లిగా పెద్దవాడు అవుతున్నాడు. ఎవరి తపస్సు ఫలితం? అరవిందో యొక్క తపస్సు ఫలితం. అరవిందో తపస్సు ఎందుకు చేసాడు? భారతదేశం యొక్క స్వాతంత్ర్యం ఇవ్వడానికి. లింకు గుర్తుంచుకోండి మీరు. అంతే కానీ గాంధీ వల్ల వచ్చింది. రావచ్చు వాళ్ల వల్ల. కానీ బ్యాక్‌గ్రౌండ్ వీళ్ల తపస్శక్తి. వీళ్ల తపశ్శక్తే లేకపోతే అది వచ్చి ఉండేదే కాదు. కానీ అందులో కూడా ఎన్ని గందరగోళాలు జరిగాయో కూడా నేను చెప్తాను ఇవాళ మీకు. ఆ బాలుడు 5, లేక 6వ క్లాసు చదువుతున్నాడు. సడన్‌గా ఇంటికి వచ్చాడు. బాగ్, లగేజ్ విసిరి పారేసాడు. పుస్తకాలు విసిరి పారేసాడు. నా భక్తులు నన్ను పిలుస్తున్నారు. నేను వాళ్ల కోసం జీవిస్తున్నాను అని అన్నాడు. అని ఏమి భజన చేసాడు. “మానస బజరే.....” అంచేత మనం మరిచిపోయాం. భారతదేశంలో దేవతలకు ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తాము, తప్ప గురువుకి మనం ప్రాముఖ్యత ఇవ్వడం లేదు ఇప్పుడు కూడా. కానీ భారతీయ ఆధ్యాత్మికత సంస్కృతి ఏమి చెప్పింది అంటే దేవతలకి కోపం వస్తే గురువు రక్షించగలడు. గురువుకి కోపం వస్తే ఎవరూ రక్షించలేరు. దేవతలని శాసించేటటువంటి వ్యక్తి గురువు. అంటే విద్యుత్తు తన నియమానుసారం పనిచేస్తుంది, కానీ అంత పెద్ద విద్యుత్ కూడా ఇంజనీర్‌కి బానిస. ఎలక్ట్రికల్

ఇంజనీరు చెప్పినట్టు చేయాల్సిందే. విద్యుత్‌కి గురువు ఎవరు? ఎలక్ట్రికల్ ఇంజనీరు. అలానే దేవతలకి గురువు. దేవతా శక్తులను కంట్రోల్ చేసేటటువంటి వాడు గురువు. ఆ గురువు యొక్క ఆజ్ఞతో నేను ఈ చదువు మానేస్తున్నాను అని చెప్పి చదువు మానేస్తాడు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఆయన వెనక్కి తిరిగి చూడలేదు. అప్పుడు అడిగాడు ఇంతకీ నువ్వు ఎవరు? అని. అంతే మల్లెపూలు కొన్ని తీసుకుని ఆయన నేల మీద విసిరితే, వచ్చిన ఆకారం ఏమిటి? షిరిడి సాయి అని వచ్చింది. అప్పటికి పుట్టపర్తి లాంటి పల్లెటూర్లో, షిరిడి అనేటటువంటి గ్రామం ఉందనే తెలియదు. ఇప్పటికి చాలా మందికి పల్లెటూర్లలలో షిరిడి గురించి తెలియదు. 1926 ప్లస్ 6 అంటే ఎవరికి తెలుసు. షిరిడి సాయి వున్నాడో లేడో? మరి ఆ పూలు ఎలా పడ్డాయి. దాని తర్వాత, దానికి ముందు ఒక ఫొటో తీస్తే, ఒక రాయి, అంటే స్వరూపం ఎలా పడింది? షిరిడి సాయి ఆకృతిలో. ఇంత చేసినా సత్యసాయి భక్తులకు షిరిడి సాయి అంటే పడదు. మనము అంత మూర్ఖులం. గురుపరంపర, షిరిడి సాయి చేసినటువంట పనులను, ఆయన సత్యసాయి అవతారంలో కొనసాగిస్తుంటే, మనలాంటి మూర్ఖులం, ప్రశ్నిస్తాము. ఆయన మూర్ఖుడు అవునా కాదా? నీ కెందుకు ఆయన ఎవడో? షిరిడి సాయి సంస్థాన్ వాళ్లకి, సత్యసాయి సంస్థాన్ వాళ్లు అంటే పడదు. ఎవరు చెప్పాలి? సత్యసాయి, షిరిడిసాయి అవునో కాదో. వాళ్లు చెప్పాలి. అంతే కదా. మీకు నచ్చింది గురువు చెప్పాలి అనేటటువంటి తుచ్ఛమైన జీవితంలో మనం జీవిస్తున్నాం, తప్ప గురువు సర్వజ్ఞుడు, సర్వవ్యాపకుడు, సర్వసమర్థుడు. అతను చెప్పినట్లు చేద్దాము అనేటటువంటి మానసిక స్థితి రాకపోతే మీరు పిచ్చివాళ్లే. ఓపెన్‌గా చెప్తున్నాను కదా. నేను సత్యసాయిని. షిరిడి సాయి యొక్క పునర్జన్మ ఖచ్చితంగా. దీని తర్వాత నేను ఇంకో జన్మ ఎత్తుతాను. ఏం జన్మ ఎత్తుతాను. ప్రేమ సాయిగా ఎత్తుతాను. అప్పుడు వీళ్లిద్దరూ కలవరు. కలవకపోతే వారికి ఎలా ఉంటుందో ఊహించుకోండి. ఎవరికి? ప్రేమసాయికి. ఎంచేతంటే షిరిడి సాయిగా తన దగ్గర ఎవరైతే వచ్చారో, వాళ్లనే సత్యసాయిగా తన దగ్గరకు పిలుచుకుంటాడు కదా. కుటుంబసభ్యులనే కదా ముందు పిలుస్తాడు. కుటుంబ సభ్యులు రాకపోతే, ఇంక బయట వాళ్లను పిలుచుకుంటాడు. పని జరగాలి కదా. నువ్వు రాలేదని పని ఆగదు కదా. గురువు రేపు ప్రేమసాయిగా ఆయన వచ్చినప్పుడు మనం, ఆయనని ప్రేమసాయిగా గుర్తించగలిగే స్థితిలో ఉండాలి అనేటటువంటి ఉద్దేశ్యంతో నేను ఆ బొమ్మ మీకు ఇస్తున్నాను. ఈ లింకు మీకు తెలిస్తే మీరు పట్టుకోగలుగుతారు. కొట్టుకోరు మీరు. ఎంచేత? ఇక్కడ వీరు ఎవర్ని వారు వేరు చేయాలో చెప్పండి. వివేకానంద గొంతుకతో అరవిందో నుంచి ఆ యోగశక్తిని ఆయన అంతరిక్షంలో స్థాపించాక, సత్యసాయి అవతరణ ఎత్తితే ఇది ఇలా జరుగుతూ ఉంటే, ఇది ఏ మధ్య కాలంలో జరిగింది? ఇప్పుడు నేను చెప్పినటువంటి మహాకలంలో జరుగుతుంది అంతే కదా? ఎంచేతంటే అరవిందో 1956లో కూడా ఉన్నాడు. సత్యసాయి ఇంకా మనమధ్యే ఉన్నాడు. ఇది ఇలా జరుగుతూ ఉంటే 1970 ఆ ప్రాంతంలో గురువులు ఇంకో ప్రణాళిక చేపట్టారు. 1920 ఆ ప్రాంతంలో యోగశక్తిని అంతరిక్షంలో స్థాపించాలి అంటే అంతరిక్షంలో దానికి తగిన స్పేస్ ఉండాలి కదా. ఓ ఏరోడ్రమ్ మనం కట్టాలంటే ఆ ఏరోడ్రమ్‌ని ఎక్కడ పడితే అక్కడ మనం కట్టలేం కదా. మరి ఆ జగజ్జనని యోగీశ్వరీ దేవిని అంతరిక్షంలో స్థాపించాలి అంటే దానికి 1950 ఆ ప్రాంతంలోనుంచే ప్రణాళిక వేసుకుంటూ వచ్చారు. మొట్టమొదట ఒక గుడ్డి వ్యక్తిని ఎన్నుకున్నారు. విరజానంద స్వామి అయన. గంగానదిలో మూడు 12 సంవత్సరాలు, అంటే 36 సంవత్సరాలు పాటు, కానీ 12, 12 సంవత్సరాలుగా గాయత్రి మంత్రసాధన చేసాడు. గుడ్డి ఆయన. మధురలో అనుకుంటా ఆయన చేసింది. ఊరు నాకు గుర్తు లేదు. మధురలో అనుకుంటాను నేను. దయానంద సరస్వతి గురువు హరిద్వార్ చేసాడు, ఋషికేష్‌లో చేసాడు. అప్పుడు పంజాబు నుంచి ఒక యువకుడు వచ్చాడు ఆర్తితో. అప్పటి సంగతి చెప్తున్నాను నేను. అప్పటికింకా స్వాతంత్ర్యము కావాలనే కోరిక, ఎవరికీ పుట్టలేదు. ఏమవుతుంది, భారతదేశం. ఎందుకు మర్చిపోతున్నారు ప్రజలు మన భారత దేశం యొక్క సంస్కృతిని. దాన్ని క్లియర్‌గా చెప్పగలిగేటటువంటి వ్యక్తిని వెతుక్కుంటూ వచ్చాడు ఈ గుడ్డి ఆయన దగ్గరకి. చెప్పాడు. నేను గుడ్డి వాడిని నాయనా, నా దగ్గర మొత్తం జ్ఞానం ఉంది. ఆ మొత్తం జ్ఞానం నేను నీకు అందిస్తాను. కానీ కండీషన్ ఏమిటంటే, నువ్వు నా పని చేసి పెట్టాలి. ఖచ్చితంగా నేను మీ పని చేసి పెడతాను. ఏం చేయాలి అన్నాడు. ఈ పాకండాన్ని, ఈ వేధవ్వేషాలని అరికట్టు. భగవంతుడి పేరిట అడుక్కుతినేటటువంటి ఈ దేవాలయాలని మూసి వేయి. భగవంతుని పేరిట వ్యాపారం చేసేటటువంటి కొలువు ఏదయితే ఉందో అది కట్టేయి. రూపాయలు 1.25 పైసలు గోదానం చేయించేవాడు, వాడేమి పురోహితుడు. ఎలా సంభవం అది. తెలివైన వాళ్లము అనుకుంటాము మనం. మహా భయంకరమైనటువంటి పాపాల్ని చేసేసాట్ట ఎవరి తాతో. కాశీకి వెళ్లాడు, వాళ్ల మనవడు. వైతరణి నది దాటాలి మీ తాత. వైతరిణి నది అంటే తెలుసా? ఏమి ఉంటుంది అందులో? చీము, నెత్తురు ఇంకా మీరు వాంతి చేసుకోగలిగే పదార్థాలు ఏమయితే ఉన్నాయో, ఆ పేర్లు అన్నీ తెలుసుకోండి. ఆ పదార్థాలతో ఆ నది నిర్మించబడి ఉంటుంది. వైతరిణి నది. ఆ నదిని దాటడానికి ఏం కావాలి? మీకు ఆవు కావాలి. మీ మూర్ఖత్వం మీరు ఆలోచించుకోండి. మీరు ఒప్పుకుంటున్నారు దానికి. ఎలా సంభవం అది. నువ్వు ఏది నాటుకుంటావో, అదే కదా వస్తుంది నీకు. మీరు అది అర్థం చేసుకోండి. ఏ భగవంతుడైనా కూడా, ఏ గురువు అయినా కూడా, ఏ సాధన లేకుండా, తపస్సు చేయకుండా నీకు ఏమీ ఇవ్వలేడు. అసంభవం. మరి ఈ గురువులందరూ, ఇస్తున్నారు

కదా? మోసగిస్తున్నారు మిమ్మల్ని. ఏలా మోసగిస్తున్నారు? సుమతి కథ చదివారు కదా శ్రీపాదవల్లభుడి చరిత్రలో. దాంట్లో 32 ఏళ్ల భర్త చనిపోతాడు. చనిపోతే గురువు దగ్గరకి తీసుకువస్తాడు. ఎలాగయినా సరే, మీరు ప్రాణదానం చేయాల్సిందే అంటే చేసేసాడు, ప్రాణదానం. ఏం చేసాడు, వచ్చే జన్మలో 90 ఏళ్లు బతకాల్సి ఉంటే దాన్ని ఇటు తీసుకు వచ్చాడు. ఖచ్చితంగా తరువాతి జన్మలో వాడు 32 ఏళ్లకి పోతాడు. ఎడ్జస్ట్‌మెంట్ అంటే ఏమిటి? అసలు నిజానికి ఈ గురువులంతా సి.ఏ. చదివి ఉంటే ఇప్పుడు ఉన్నటువంటి సి.ఏ. వాళ్లకు ప్రాక్టీస్ ఉండదు. అన్నీ ఎకౌంటింగ్. మొత్తం జీవితం ఎకౌంటింగే. అందుకే వెంకయ్యస్వామి, లెక్కలు సరి చూస్తున్నాను అనేవాడు. అంచేత లెక్కలు సరిచూడు నాయనా అన్నారు. ఎవరు ఎవరిని అన్నారు? గిరిజానంద స్వామి, దయానంద స్వామిని. బాబూ నేను నీకు నేర్పుతాను. భారతీయులకి కాస్త నువ్వు తెలివితేటలు ఇయ్యి. ఎలా మోసపోతున్నారో పురోహితుల చేతుల్లో. వాళ్ల చేతులలో ఉత్తినే ఏమీ రాదు మీకు. మీరు అది గుర్తుంచుకోండి. అసంభవం అది. షిరిడి సాయి అయినా ఉత్తినే ఇవ్వడు. మీరు మందు ఒప్పుకుంటున్నారు. నేను ప్రేమతో, శ్రద్ధతో, సబూరితో వస్తానని. దాని తర్వాత ఆయన వాయించుకుంటాడు మిమ్మల్ని. నేను ఇచ్చాను చూసావా? ప్రామిసరీ నోటు రాస్తున్నారు మీరు. ఇప్పుడు సరే ఇచ్చేస్తాడు, మీ కోరిక ప్రకారం. ఖచ్చితంగా మీరు దాన్ని తీర్చుకుంటారు కదా. తప్పేముంది తీసుకోడంలో. గురువులందరూ కూడా ఒకే గుడ్డ, తాను. అంచేత దయానంద సరస్వతీకి ఏమి చెప్పాడంటే, సద్బుద్ధి లేదు మనుషులకు. ఇది కామన్‌సెన్స్ విషయం. నీవు కష్టపడకుండా, నీకు ఏదయినా వస్తే ఉండదు, అది నీ దగ్గర. ఉండదు కష్టపడకుండా వస్తే. నేను మీకు చాలా సార్లు చెప్పాను. లాటరీలో లక్షలు వచ్చినటువంటి చాలా మంది ఉన్నారు కదా. ఆ లక్ష రూపాయలు పెట్టుకుని అతడు పైకి వచ్చాడని, ఎప్పుడైనా, పేపర్లో చదివారా ఒక్కళ్ల గురించి. అలా లాటరీలో వచ్చే డబ్బుతో మీరు పైకి రాలేరు. అసంభవం అది. ప్రకృతి నియమానికి విరుద్ధం అది. అంచేత ఎప్పుడు ఆశించకండి, కష్టపడకుండా డబ్బు వచ్చినా, తాత్కాలికంగా మీరు అనుకుంటారు వచ్చిందని. ఏదో కారణంతో తుడిచి పెట్టుకు పోతుంది. ఇక్కడ షిరిడిలోనే మొన్న మీరు కథ చెప్పారు. మూడు రూపాయల ఫొటో, 50, 60 రూపాయలకి అమ్మి కోట్లు సంపాదించుకున్నాడు. మొత్తం కోట్లు ఎగిరి పోయాయి. దాని తర్వాత మళ్లీ షిరిడి సాయి దగ్గరకు వచ్చి బతిమాలుకుంటే, మళ్లా వాళ్ల జీవితం నిలబడింది. పోయిన వాళ్లు వచ్చారు. మళ్లీ కుటుంబాలు స్థిరపడ్డాయి. ఇక్కడ జరిగిన సంఘటనలే. అంచేత ఈ బుద్ధి సద్బుద్ధిదాయకమైనటువంటి వేద విజ్ఞానాన్ని అంటే ఆ నాచురల్ వే ఆఫ్ లివింగ్, ఈ ప్రాకృతిక నియమాలను ప్రపంచానికి అందచేయడానికి ఏకైక మార్గం ఏమంటే గాయత్రి మంత్రం. సర్వజీనీనం చేసారు. అడ్డు తగులుతున్నారు చాలా మంది మనుష్యులు. స్త్రీలు చేయకూడదు, వాళ్లు చేయకూడదని. ఇదంతా మూర్ఖత్వమే. తీసేయి దాన్ని. నీకా దమ్ము ఉందా? ఎదురు తిరుగుతారు. చివరకు ఆయన మీద హత్యాప్రయత్నాలు జరిగాయి. దయానంద సరస్వతి మీద చివరకు విషప్రయోగంతోనే ఆయన చనిపోయాడు. ఆయన శిష్యులే, ఆయనకు విషప్రయోగం చేసారు. చేసినా కూడా, ఆయన నేపాల్ నుంచి వచ్చినటువంటి అతనికి, విషమిచ్చినటువంటి ఆ వంటవాడిని పిలిచి అతనికి 200 రూపాయలు ఆ కాలంలో ఇచ్చి, నువ్వు రాత్రికి రాత్రి వెళ్లిపో. లేకపోతే మిగితా శిష్యులు నిన్ను చంపేస్తారు. ఆ హృదయం అర్థం చేసుకోండి. ఒక సారి విషం ఇచ్చారు. ఆయన తపస్సక్తితో దాన్ని జీర్ణం చేసుకున్నారు. రెండవసారి ఎందుకు చేసుకోలేదో మరి నాకు తెలియదు. వాళ్ల గురువుల యొక్క ప్రణాళిక నేను ఏమి చెప్తాను. ఎందుకు చేసాడో. కానీ ఎవరైతే ఆయనకి విషం ఇచ్చాడో, వాడిని చచ్చిపోనీకుండా, నువ్వు నేపాల్‌కి పో అని పంపించారు. గాయత్రి మంత్రాన్ని సర్వజనీనం చేసాడు ఆయన. కానీ ఆయన గాయత్రి మంత్రాన్ని సర్వజనీనం అయితే చేసాడు, కానీ, గాయత్రి మంత్రాన్ని ఉపాసన చేసేటటువంటి విధానాన్ని ప్రజలకు అందచేయలేకపోయాడు. ఎంత పెద్ద గురువు అయినా, ఎక్కడో అక్కడ, చిన్న చిన్న......... తప్పదు అది. ఎందుకంటే పెద్ద ప్రణాళికలో అంతా సరిగ్గా జరగదు కదా. అలాంటి స్థితిలో 1911లో ప్రపంచంలోనే ఓ అద్భుతమైనటువంటి సంఘటన జరిగింది. అది ఏమిటంటే పరమాణు విస్ఫోటనం. అంచేత పరమాణు విస్ఫోటనం ఎప్పుడైతే జరిగిందో, అదే కాలంలో ప్రపంచంలో, ఇంకో విస్ఫోటనం జరిగింది. ఇంకో వ్యక్తి అవతరణం జరిగింది. ఆ వ్యక్తి యొక్క అవతరణతో పాటు గాయత్రి మంత్రాన్ని సర్వజనీనం చేసేటటువంటి ఇంకొక ప్రయత్నం జరిగింది. ఈసారి గురువులు ఒక విశేషమైనటువంటి వ్యక్తిని, ఎన్నుకున్నారు. గాయత్రి మంత్రాన్ని ప్రచారం చేయడానికి. మొదట ఎన్నుకున్నది, దయానంద సరస్వతిని. ఈసారి ఎన్నుకున్నటువంటి వ్యక్తికి విశేషమైనటువంటి సామర్థ్యం ఉంది. అదేమంటే, ఆల్‌రెడీ భారతదేశానికి కావలసిన వాతావరణం నిర్మించడానికి, 500 సంవత్సరాల నుంచి ఈ ఆత్మ ప్రయత్నం చేస్తోంది. 1250 ఆ ప్రాంతాలలోంచి, గురువులు 1950 ఆ ప్రాంతంలో, ఈ ప్రణాళిక మొదలు పెడితే, ఆ ఆత్మ సొంతంగా తన ప్రణాళిక మొదలు పెట్టేసింది. 1250 లోనే కబీరు దాసుగా ఈ ప్రణాళిక, ఏ ప్రణాళిక? హిందూ, ముస్లీములు కలిసి జీవించలేకపోతున్నారు. వాళ్లు కలిసి జీవించాలి. అప్పటి నుంచి ఇప్పటి వరకూ సాధించలేకపోయారు, గురువులందరూ కూడా కలిసి. ఎందుకంటే మనం తప్పు చేస్తున్నాం. ఎంచేతంటే, అసలు ఆ దృష్టే లేదు మన ఉద్యోగాలు, మీ పిల్లల పెళ్లిల్లు తప్ప, అసలు భారతదేశం ఎట్టుపోతోందో అనే ఆలోచనే, లేకపోతే ఏ గురువు మాత్రం ఏమి చేయగలడు. ఆ కబీరు దాసుకి మంత్రదీక్ష ఇవ్వడానికి ఎవ్వడూ, సిద్ధంగా లేరు ఆ ఆత్మకు. కానీ,

ఆ ఆత్మ అప్పుడు తీసుకుందే సంకల్పము, ఇప్పుడు మీరు తీసుకున్నటువంటి మూడు సంకల్పాలు. 1) భూమిపై స్వర్గావతరణ, 2) వేదవిజ్ఞానానికి అణుగుణ్యంగా జీవించడం, 3)శాంతి, సమృద్ధి, సుఖము అందరికి అనేటటువంటిది ఆ ఆత్మ తీసుకున్నటువంటి నిర్ణయం. ఒంటరి ఆత్మ నిర్ణయం. ఎవ్వరూలేరు సహాయ పడడానికి. 800 సంవత్సరాల సంగతి చెప్తున్నాను నేను. ఆ లింకులు ఎలా ఉంటాయో. మీరందరూ కూడా దానితో సంబంధించినటువంటి వ్యక్తులే కనుక ఇక్కడ ఉన్నారు అన్నది గుర్తు చేసుకోండి. ఉత్తినే ఈ మాటలు మీరెందుకు వింటారు. వింటే పోవోయ్ ఈ సోది కబుర్లు అని పోయి వుండేవారు మీరు. మీలో ఆ ఆర్తి ఉందే, ఆ కదలిక ఉందే, అది తెలుపుతోంది, మీతో వాళ్లకి సంబంధం ఉంది అని. దీక్ష ఇవ్వనన్నాడు, ఎవ్వరూ ఇవ్వరు. ఆ కాలంలో కాశీలో, రామానంద స్వామి అనేటటువంటి ఒక మహాభక్తుడు ఉండేవాడు. ఆయన నోట్లోంచి కనక రామనామ దీక్ష తీసుకుంటే జీవితం ధన్యం అయిపోతుంది అని, మరి ఈయన తల్లితండ్రులెవరో తెలీదు కబీరు దాసుకి. అప్పుడు ఓ ట్రిక్ పన్నాడు. మూడు గంటలకి రామానంద స్వామి, ఎస్.సి. ఘాట్‌లో స్నానం చేయడానికి దిగుతాడు. హింది వాళ్ల అలవాటు ఏమిటంటే, ఎవర్నయినా తొక్కినా చేసినా, సారీ అనరు. రామ్ రామ్ అంటారు. మనం కూడా రామ రామ అంటాం కదా. ఇప్పుడైతే మనం విదేశీయులం అయిపోయాం కనక, రామ రామ అనేటటువంటి మాట చచ్చినా రాదు రామా రామా. పడుకున్నాడు చీకట్లో. తెలుసు ఆయన ఏ మెట్ల మీద వస్తాడో. దిగుతుంటే, పావుకోళ్ల చప్పుడు అవుతుంటే, ఈయన కదిలాడు. చివరకి, ఈయన మీద పడింది కాలు. రామ్ రామ్ అని అన్నాడు ఆయన. జైగురుదేవ్ అన్నాడు. అంతే అయిపోయింది. మంత్రదీక్ష ఇచ్చావు నాయనా అన్నాడు. ఆ రామ నామాన్ని పట్టుకున్నాడు. పట్టుకున్న తరవాత ఆ ఆర్తి ఎంతదో, గురువు దీక్ష ఇవ్వలేదు. గురువు నిజంగా ఏం చెప్పాడంటే, నన్ను క్షమించు దీక్ష ఇచ్చినందుకు అన్నాడు. రామ్ రామ్ అనటంతో రామానంద స్వామి దీక్ష ఇవ్వలేదు. ఆయన ఉద్దేశ్యం ఏమిటి? సారిరా అన్నాడు ఆయన. కానీ అది పట్టుకున్నాడు. పట్టుకున్నటువంటి వ్యక్తికి గురువు మీద భక్తి ఎంతో చూడండి. "గురుగోవింద్ దేనే ఖడే, కాకే లాగూ పాయ్ బలిహారో గురు ఆపానే గోవింద్ దియా బతాయే" -- ఇక్కడ మంత్రదీక్ష ఇవ్వలే. ఇక్కడ నెత్తి మీద ఎక్కి మంత్రదీక్ష ఇస్తుంటే, నువ్వా గురువ్వి అనే వాళ్లము మనము. అవును. ఎంత దిగజారిపోయిందో భారతీయ సంస్కృతి. దాన్ని మళ్లీ మనం పట్టుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాం. అందుకే ఇక్కడ ఏకీకృతమైనాము. ఆ ఫొటో అది జాగ్రత్తగా ఉంచుకోండి. ఇది ఐ.డినే కాదు, మొత్తం గురుపరంపర అందులో చిత్రీకరించి ఉంది. ఆ బొమ్మల్లో కొంచెం అవగాహన చేసుకోండి. దాన్ని చదువుకుందాం మనం. ప్రతి గురువు యొక్క చరిత్ర కూడా ఖచ్చితంగా నేను విశదంగా ఇలానే వివరిస్తాను. ఎప్పుడెప్పుడో క్లాసులు పెట్టో మీ ఊళ్లోకి వచ్చో చెప్తాను నేను. మీరు వీలు కలగచేయాలి నాకు. నేను వస్తాను మీ ఊళ్లకి. ఓ 20, 30 మంది రోజూ వచ్చి, ఓ 9 రోజుల క్లాసులు నేర్చుకుంటామంటే, కానీ ఆ ఆర్గనైజేషన్ చేసేటటువంటి తెలివి మీకు వుండాలి. కానీ మీరు ఎక్కడికి పిలిచినా, నేను ఖచ్చితంగా వస్తాను. నాకు అసలు సమయం లేకుండా మీరు చేస్తే నేను ఉద్యోగం మానేసుకుంటాను అని మీ ముందు చెప్పడం లేదు. షిరిడి సాయికి చెప్తున్నాను. కానీ ఆ కండీషన్ మీరే ఏర్పరచాలి. కానీ మీరు ఆచరణ చేయాలి. అంచేత ఆ వ్యక్తి గురుగోవిందా - కబీరుదాసు అర్ధరాత్రి తలుపుమీద చప్పుడైతే తలుపు తెరిచాడట. అప్పుడు అక్కడ ఇద్దరు నుంచుని ఉన్నారు. గురువు ఉన్నాడు, గోవిందుడు ఉన్నాడు. ఇద్దరూ లోపలికి వచ్చారు. ఇప్పుడు ముందు ఎవరికి నమస్కారం పెట్టాలి. కబీరు దాసుకి అనుమానం వచ్చింది. నేను ఖచ్చితంగా భగవంతుడికి దండం పెట్టను. ఎందుకు? అసలు వాడు భగవంతుడని చెప్పింది నువ్వు. నువ్వు చెప్పకపోతే, నాకెక్కడ తెలిసేది. అందుచేత ముందు నీకే దండం పెడతానన్నాడు. కానీ అలాంటి వాడే ఇక్కడ కూడా చెప్పాడు. మన ధ్యానం గురించి దాని గురించి కూడా చెప్తూ వచ్చిన ఉదాహరణ "మాలాతో కర్‌మే ఫిరే......" అనేటటువంటి పద్యం చెప్పాడు. మాల చేతిలో తిరుగుతుందట, నాలుక మాత్రం తిరేగేస్తుంది, కానీ మనస్సు ఎక్కడ తిరిగుతుందో దేవుడికి తెలియాలి. ఎక్కడ తిరుగుతుంది? నేను ఇంటికి వెళ్లాను, తాళం వేసానో లేదో, మా పిల్లవాడు హోమ్ వర్కు చేసాడో లేదో అలాంటివి. ఇది కాదు నాయనా స్మరణ అని అన్నాడు. మనస్సు ఏమంత్రం జపం చేస్తున్నామో దాని ఉంచుకుందాము. "ఓం సాయి వెంకటేశ శ్రీరాం ఓం " - అందులో లీనం అయిపోవాలి. ఆ మంత్ర తరంగాలలో అది మీకు శక్తినిస్తుంది. అన్నింటికి శక్తి నిస్తుంది. మీ యొక్క ఆవేదనలు కానీ, బాధలకు కానీ, కోరికలకు కానీ ఖచ్చితంగా ఇస్తుంది అది. అది మహా మహుల యొక్క నమ్మకం. కబీరుకి ఆ శక్తి ఏదిచ్చింది? రామనామమే కదా! అంచేత మీరు ఆ నామం యొక్క గొప్పతనాన్ని అర్ధం చేసుకోండి. దీనులను, పాపులను, ఆర్తులను, రక్షించేటటువంటి నామమే. ఆ అనుభూతితో చేసుకోండి. అప్పుడది స్మరణ అవుతుంది. అని చెప్పుకుంటూ వచ్చిన తరువాత, శరీరం వదిలేసిన తరువాత, హిందువులు, ముస్లీములు అయినటువంటి ఆయన శిష్యులు ఆయన దగ్గరకి చేరారు. కొట్టుకున్నారు. జీవితాంతం ఆయన చెప్పింది మర్చిపోయారు. దేనికి? ఈయన శరీరాన్ని కాల్చాలా? సమాధి చేయాలా? ఏమి చేయగలడు ఆ గురువు. ఎన్నో సార్లు మనకు చెప్పగలడు. 125 సంవత్సరాలు బతికాడు ఆయన. రామనామం యొక్క శక్తిని అర్ధం చేసుకున్నటువంటి వ్యక్తి. గురువు యొక్క శక్తిని అర్ధం చేసుకున్నటువంటి వ్యక్తి దగ్గర ఉన్న శిష్యులు! అప్పుడో చమత్కారం జరిగింది. ఆయన శవం మాయమయిపోయింది.

అక్కడ మల్లెపూలు మిగిలాయి. ఆ పూలను పంచుకున్నారు. సగం పూలు కాల్చారు -----చూడండి, మీరు ఎప్పుడు మారతారు అసలు. గురువు మీద నమ్మకం ఎప్పుడు వస్తుంది? ఎందుకు ఈ యావ ప్రపంచం మీద. ఎన్ని సార్లు చెప్పినా ఇదే తప్పా. ఈ ఒక్క కోరిక అయిపోనీయండి మాస్టారూ? ఎప్పటికమ్మా మీ కోరికలు తీరేవి. ఒక్కసారి వాళ్లు ఏం చెప్తున్నారో, అర్థం అయితే మీరు అమరులు అయిపోతారు. ఇప్పుడు వాళ్ల గురించి 1250లో పుట్టినటువంటి ఆ వ్యక్తిని గురించి, ఇప్పుడు చెప్పుకుంటున్నాము. ఆయనకి ఇంతా చేస్తే చదువు కూడా రాదు. "మసీకా గత్ హతల్ గయే నహీ " కాగితాన్ని కూడా, ఇంకుని కూడా నేను చేత్తో ముట్టుకోలేదు అంటాడు ఆయన. రాయడం తెలిస్తే కదా, ముట్టుకోవడానికి. అలాంటి వాడిని మహా మహా పండితులు పి.హెచ్.డి చేస్తున్నారు ఆయన మీద. మీ పిల్లలకు మాత్రం ఈ విద్య నేర్పించే దమ్ము లేదు మీకు. ఎంచేత? అడుక్కుతినే మనస్తత్వం. దానికి ఎవడేం చేస్తాడు. ఎవడి మనస్తత్వాన్ని బట్టి వాడుంటాడు. కానీ అడుక్కోవద్దు అలాగ. కానీ ఆ నామాన్ని కనక మీరు చేసుకోగలిగితే అది మిమ్మల్ని పైకి లేపుతుంది. సరే జరగలేదు, కుదరలేదు. అక్కడ ఎవరు? కబీరుదాసు. ఒంటరిగా మొదలు పెట్టాడు యాత్ర. దేనికి? పృథ్విపై స్వర్గావతరణ, భూమిమీద వేదవిజ్ఞానం యొక్క బీజాలు నాటడానికి. అంటే సహజ జీవితాన్ని జీవించడానికి శాంతి, సమృద్ధి, సుఖం అందరికి ఇవ్వడానికి. ఒకే ఒక్కడు. దానికి మీకు, కంపేరిజన్ ఎక్కడా దొరకదు ఖచ్చితంగా. మీరు ఎంత వెతికినా కూడా పుస్తకాల్లో కూడా ఎక్కడా దొరకదు. భక్తికి- భక్తి, జ్ఞానానికి - జ్ఞానం, ఆచరణకి- ఆచరణ. కబీరుదాసులో దొరికేదంతా, మీకు ఎవ్వరి దగ్గరా దొరకదు. పోనీ మెడిసన్ చదివేసాము, మీరు వెధవ చదివేసాం. మీరు ఎవ్వరు పండితులు కారు. ఎవడు పండితుడు అవుతాడు? "ధాయ్ అక్షర్ ప్రేమ్ కా --- " ప్రేమ ఎవరికి తెలిసినదో వారు నిజమైన పండితులు అని చెప్పారు. ఏమీ చదువురానటువంటి పండితుడు. సరే ఇక లాభం లేదు అనుకున్నాడు. 100 సంవత్సరాలు గ్యాప్ ఇచ్చి మళ్లీ పుట్టాడు. ఈసారి పుట్టడం, పుట్టడం మహారాష్ట్రలో పుట్టాడు. గురువుగా శివాజీ కాలంలో. సమర్థగురు రామదాసుగా పుట్టి ఏమి చేసాడు? హిందువులు బలహీనులైపోయారు. వీరిలో జాతి గౌరవం సమసి పోయింది. అంచేత ముందు హిందువుల మీద కాన్సన్ట్రేట్ చేద్దాం. హిందువులకి మళ్లీ వాళ్ల యొక్క జాతి గౌరవాన్ని అర్థం అయ్యేటట్టు చేద్దాము అని చెప్పి, పూర్తిగా భారతీయత వైపు మొగ్గు చూపించారు.ఎందుకు? ఏదయినా కాస్త వెన్నుముక ఉంటే, ఎదన్నా కాస్త కదపొచ్చు అన్నాడు. వెన్నుముక వచ్చింది. చత్రపతి శివాజీ లాంటి శిష్యుడు దొరికాడు. దమ్ము ఉన్నటువంటి శిష్యుడు అతను. అతను ఏం చెప్పాడంటే, ఆ రాజ్యం నాది కాదు సార్, రాజ్యం మీది, నేను వదిలేస్తున్నాను, వెళ్లిపోతున్నాను అని. బాబూ వెళ్లిపోకూ, నీలాంటి వాడికోసమే చూస్తున్నాను. కిందటి జన్మ ఎవరూ దొరకలేదు. ఈ జన్మలో నువ్వు పోతానంటే ఎట్లా. నువ్వు ఉండక్కడే, నా బదులు నువ్వు రాజ్యం చెయ్ అన్నాడు. చేసాడు. ఛత్రపతి శివాజీ చేయగలిగినటువంటి పనులు చేసిన తరువాత, ఆ గురుశిష్యులు ఇద్దరూ ఒక ఒప్పందానికి వచ్చారు. మళ్లీ జన్మ ఎత్తుతాను. అప్పుడు ముందు నువ్వు రా. ఈ సమర్థ గురు రామదాసు, చత్రపతి శివాజీ మధ్య జరిగిన ఒప్పందం. ఇద్దరూ వచ్చారు. మళ్లీ కలిసి పుడదాం. కొట్టుకోలేదు మనం. నన్ను పీక్కు తినలేదు. శవాన్నే కదా పీక్కుతిన్నారు, కబీరు దాసుగా ఉన్నప్పుడు. ఏం జీవితమో, చూడండి అసలు, మనం తెలివైన వాళ్లము అనుకుంటాము కానీ! అంచేత నువ్వు నచ్చావురా, రాజ్యమే ఇచ్చేస్తానన్నావు నువ్వు. నా బదులు నువ్వు రాజ్యం చెయ్యి. నువ్వు రాజ్యం ఇస్తాను అనేటటువంటి మాటను గుర్తుంచుకుంటాను. చూడు నేను నీకు ఏమి ఇస్తానో తరువాతి జన్మలో అన్నాడు. మీరు ఎప్పుడు ఇస్తే అప్పుడు అన్నాడు ఆయన. మళ్లీ పుట్టారు. సమర్ధగురు రామదాసు, రామకృష్ణపరమహంసగా. ఈ మూడు జన్మలలో ఒకటే ఒక లక్ష్యం. పృథ్విపై స్వర్గావతరణ. సహజ జీవిత విధానము, లేక వేదమయ జీవిత విధానము, శాంతి సమృద్ధి, సుఖం అందరికి.

ఉపాసిని బాబా గురించి అడిగారు. అది చెప్పాలంటే ఈ గందరగోళం అంతా తెలియాలి. రామకృష్ణ పరమహంసగా పుట్టాక, ఈయనకు ఒక విషయం అర్థం అయ్యింది. మనుష్యులని మార్చాలి అంటే దేవతాశక్తులు కావాలి. కానీ దైవీ శక్తి ఎక్కడా లేదు ప్రపంచంలో. అంచేత ముందు దేవతలన్నింటిని కూడా పునఃస్థాపితం చేయాలి. అంతరిక్షంలోని అన్నీ దేవతా శక్తులనీ తీసుకొచ్చి పెట్టాడు. ఒకే ఒక వ్యక్తి సాధన, మనం ఒకే ఒక దేవతను సాధించడానికి ఒక జన్మ పడుతుందో, ఎన్ని జన్మలు పడుతుందో. ప్రపంచంలో భారతీయ సంస్కృతిలో, ఎన్ని దేవతలు ఉన్నాయో అన్ని దేవతలను కూడా, ఆయన ఉపాసన చేసి సిద్ధి పొంది ఆ దేవతలని, అంతరిక్షంలో పెట్టాడు. ఆయన అన్నింటిని అంతరిక్షంలో పెడుతున్నటువంటి సమయంలో ఆయన దగ్గరకు, బెల్లం చుట్టూ చీమల్లాగా, ఈగల్లాగా చేరాయి. ఈయనేదో భారతదేశ స్వాతంత్ర్యానికి, భూమిపై స్వర్గావతరణకి, ఇంకా వేదమయ జీవితానికి, శాంతి, సమృద్ధి,సుఖం అందరికి - తపస్సు చేసి అంతరిక్షంలో పెడుతూ ఉంటే, ఇంజనీరుంగ్ ఫీస్ సమకూరుస్తున్నప్పుడు, నాకు స్వెట్టర్ కావాలని, బ్యాట& కావాలని, ప్రాణం తీసేస్తుంటే, తండ్రికి ఏమవుతుంది? అంత పెద్ద ప్రేమ మూర్తి భరించలేక, ఆర్తితో, ఈ మొత్తం గురుపరంపరను శాసించేటటువంటి ఒక సెంటర్ ఉంది. మీకు ఉన్నటువంటి బొమ్మలో బ్లావెట్స్కీ బొమ్మ స్త్రీగా ఉంటుంది. అక్కడ తెలుస్తుంది అసలు ఇదంతా కూడా, ఆవిడ రాసినటువంటి సీక్రెట్ డాక్ట్రిన్ అనేటటువంటి పుస్తకంలో, అసలు ఇదంతా కూడా ఎక్కడ నుంచి వస్తుందో,

ఎక్కడ నుంచి ఆదేశాలు వస్తాయో, అవంతా కూడా మీకు తెలుస్తాయి. ఆ ఆదేశాలను మొత్తం సీక్రేట్ డాక్ట్రిన్ చదివితే అర్థం అవడం లేదని చెప్పి ఆ గురుపరంపరే, ఈ షిరిడి కాంపుకి, ఒక వ్యక్తిని పంపించింది. ఎవరా వ్యక్తి? ఏమా కథ? అమలాపురం నుంచి వచ్చిన ఆచార్యుల గారు. ఎంచేత? సీక్రేట్ డాక్ట్రిన్ చాలా మందికి అర్థం కావడం లేదు అని చెప్పి, సి.వి.వి. గారు ఓ రోజు రాత్రి ధ్యానంలో కూర్చున్నారు ఆవిడ దగ్గర. ఆయన సీక్రేట్ డాక్ట్రిన్ మొత్తం వివరించడానికి ప్రయత్నం చేయలేదు. తెలుసు మన బుర్ర ఎంత ఇదో. అంచేత ఫార్ములా రూపంలో ఇచ్చేసాడు. ప్రతీ పూర్ణిమా ధ్యానంలో ఆ 24 మంత్రాలనే మిస్టిక్ మంత్రాలుగా చదువుతాం మనం. మరి ఆ విద్య నేర్చుకోవాలి మీరు. మీకు సిలబస్ మాత్రమే చెప్తున్నాను. మీరు ఎన్ని రోజులు, ఎన్ని సంవత్సరాలు, తీసుకుని నాతో ఇవి నేర్చుకుంటారో, మీ ఇష్టం. మీరు ప్రణాళిక వేసుకుని, నాతో చెప్పించుకోండి. నాకు ఏమీ అభ్యంతరం లేదు. మీరు వేసుకోలేదు. నాకేమీ బాధ లేదు. ఎంచేతంటే కబీరుదాసు వాళ్లకు లేని బాధ నాకెందుకు? కావున, రెంటికి నేను సిద్ధమే. ఒక వైపు నేను మీకు ఓపెన్ ఆహ్వానము ఇస్తున్నాను. రెండోది మీరు ఆహ్వానించకపోతే, నేను బాధ పడను. అది కూడా చెప్తున్నాను. అంచేత ఈ సి.వి.వి. యొక్క మిస్టిక్ మంత్రాలు, పూర్ణిమా ధ్యానము, ఈ విధానాన్ని మెల్ల మెల్లిగా ఈ దారమ్మట ప్రజలకి అందిస్తుంటే, ఎవరు అందిస్తున్నారు? గురుపరంపర వెనకాతల ఉన్నటువంటి శక్తులు. దానికి మనం ఒక కోడ్ నేమ్ ఇచ్చుకున్నాము. కానీ సరి అయిన పేరు మాత్రం కాదు. దాన్నే మనం “శంబలా” అంటాము. అదికాదు, ఎందుచేతంటే, సరైన పేరు చెప్పరు వాళ్లు. అక్కడ నుంచి ప్రేరణలన్నీ వస్తుంటాయి. ఆ ప్రేరణలు వస్తున్నటువంటి వాళ్లు రామకృష్ణ పరమహంస యొక్క ఈ బాధలు చూసారు వాళ్లు. చూసింతరువాత, షిరిడి సాయికి అప్పచెప్పారు, ఆ బాధ్యత. ఈయన డబ్బు ఎవరో కొల్లగొట్టేస్తున్నారు. ఈయనకి ఏదో, భూమిపై స్వర్గావతరణకి, వేదమయ జీవితానికి, శాంతి, సమృద్ధి సుఖం, అందరికి కావలసినటువంటి తపస్సు చేసుకుని దేవతా శక్తులను, అలా పెట్తో ఉంటే, ఆ దేవతా శక్తులందరిని, ఒక్కొడు పక్కనుంచి లాగేసుకుంటున్నాడు. ఆయనకి చాలా విసుగ్గా ఉందిట అంటే ఏదయినా ఒక పద్ధతి ప్రకారం జరుగుతుంది కదా గురువులది. మన ఇష్ట ప్రకారం ఏమీ జరిగిపోదు కదా. నేను ఆర్డర్ చేస్తున్నాను చేసుకో అని. షిరిడి సాయికి ఎస్.ఓ.ఎస్. వచ్చింది. ఏమయ్యా, ఇలాంటి గందరగోళం జరిగిపోతోంది భారతదేశంలో రామకృష్ణ పరమహంస అనేటటువంటి వాడు, మరివాడికి నువ్వేమైనా చేయగలవా? షిరిడి సాయికి అర్థం కాలేదు. అలా అంటే వచ్చేయి అన్నారు శంబాలాకి. మాట్లాడుకుందాము, ఎందుకీ గొడవంతా అన్నారు గురువులు. మరి ఇక్కడ నా పనో అన్నాడు. కాపలా కాస్తారు లే. మూడు రోజుల పాటు నీ శరీరం ఏమీ అవదు. మేము గ్యారెంటీ వుంటాము దానికి. మూడు రోజుల లోపు నీకు చెప్పింది అర్థం కాకపోతే, నీ ఖర్మ. నీ శరీరం పోతుంది. 3 రోజులు ఆపగలరు గురువులు కూడా శరీరాన్ని. ఆ ఒప్పందం మీద ఆయన శరీరం వదిలేసి, అక్కడికి వెళ్లిపోయి, రామకృష్ణపరమహంస, ఆయన ఏం మాట్లాడుకున్నారో, షిరిడీ సాయి ఏవన్నాడంటే ఈగందరగోళం అంతా ఏమీవద్దు, నువ్వు ఏ భౌతికమైన కోర్కెల్ని తీర్చవద్దు. ఒకవేళ, ఏవరైనా నిన్ను ఏ కోరిక కోరినా అది నేను తీరుస్తాను. అంచేత షిరిడి సాయి దగ్గరే, ఆ వీలు ఉంది. మీరు ఏదైనా అడిగేయవచ్చు. దానికి ఆయన ఒప్పుకున్నాడు. అంచేత అడగడంలో తప్పులేదు కానీ, ఇక్కడ అడగండి. అందుకు షిరిడికి రమ్మన్నాను. మీరు అడిగేసేదేదో, ఇప్పుడే అడిగేసుకోండి పూర్తిగా. ఆ బాధ్యత ఆయన తీసుకున్నాడు. ఏదైనా అడగండి, కానీ మీరు మర్చిపోకండి వాళ్లు చార్టెడ్ ఎక్కౌంటెంట్స్ మాత్రమే. జంబ్లిగ్ చేయగలరు ఎకౌంట్స్‌లో. కానీ ఎకౌంట్ ఉండాలి మీ దగ్గర. టాక్స్‌వేట్ చేస్తారు, పర్వాలేదు, కానీ ఎంతో కొంత సంపాదన మీరు చూపించాలి కదా. అందులో ఈయన ఎక్స్‌పర్ట్ అని ప్రూవ్ చేస్కున్నాడు. అందుకని ఆయనకి ఇచ్చేసారు. ఆయన పని ఆయన చేస్తున్నా ఆల్‌రెడీ అయిపోయాడు రామకృష్ణపరమహంస. ఏంటీ? సహాయం అడగడంలో. కాన్సర్ వచ్చేసింది ఆయనకి. శివాజీకి ఎక్కడ గుర్తుంటుంది. ఆయన ఏదో అవస్థ పడుతున్నాడు సైకిల్ తొక్కుకుంటూ. పూనా? పూనాలో కాదు, పాకిస్తాన్ దగ్గర ఊరు అనుకుంటా. ఊరు పేరు సరిగ్గా తెలియదు. ఇంటర్ మీడియెట్ స్కూల్‌కి వెళ్లి వస్తున్నాడు. ఈయనగారు ఇక్కడ నుంచి ఎంత కొట్టినా, ఎవరు రామకృష్ణపరమహంస, శివాజీ నువ్వు లే, శివాజీ నువ్వు లే అంటే, వాళ్ల అమ్మా వాళ్లు ఆయన పేరు శివాజీ అని పెట్టలేదు ఈ జన్మలో. ఇంకోటేదో పేరు పెట్టారు. అప్పుడేం చేసారు. ఒక యోగిని ఉండేది. నడిరోడ్డు మీద కూర్చుంది. ఆవిడతో అన్నాడు. తల్లీ వాడినొక సారి చూడు, వాడికి గుర్తు రావడం లేదు. ఆవిడ ఊరుకోకుండా, వాడిని పిలిచి ఆజ్ఞా చక్రం మీద ముద్దు పెట్టింది. దెబ్బకు వాడికి, అంతా గుర్తుకు వచ్చింది. పిచ్చి ఎక్కింది. బుర్ర గోడకేసి కొట్టుకునే వాడు. ఆ బాధ భరించలేక పోయేవాడు. కానీ వాడికి అద్భుతమైన ఆనందం ఉండేది. ఏం జరుగుతుందో తెలియదు. ఎవరి గురించి చెప్తున్నానో అర్థం అయ్యింది కదా. సాయిబాబా గురించి చెప్తున్నాను. హజరత్ బాబా జాన్, నిద్ర లేపింది వాడి ఆజ్ఞా చక్రాన్ని. కానీ ఆయనకి ఇంకా స్మృతి రాలేదు. అప్పుడు షిరిడి సాయి దగ్గరకి వచ్చేసరికల్లా ఆల్‌రెడీ, ఈయన దగ్గర ఇలాంటి బాధతో బుర్ర కొట్టుకుంటున్నటువంటివాడు ఇంకొకడు ఉన్నాడు. కాశీనాధ్ శాస్త్రీ. ఆయన ఎవరు. ఉపాసినీ బాబా. దొందుకు దొందు. బలే దొరికారు, నాకు షిరిడి సాయికి. ఈ రామకృష్ణ పరమహంస మామూలు వాడా? బలే మనిషిని పంపించాడు నా దగ్గరకి. సరే నేనేదో సరిదిద్దుతున్నానని. ఉపాసిని బాబా అడ్జెస్ట్ అయిపోయాడు. సకోరి దగ్గర ఉన్నాడు. వెళ్లు వాడి

దగ్గరకి అన్నాడు. ఆయన ఊరుకున్నాడా? వెళ్లి ఒక ఇటుక రాయి విసిరి కొట్టాడు. తీరా విసిరి కోట్టే సరికి, హజరత్ బాబా జాన్ ఎక్కడ ముద్దు పెట్టుకుందో, అక్కడ తగిలింది. పిచ్చి పట్టింది. అంటే సినిమా వాళ్లు కరెక్ట్. ఎలా కరెక్ట్? ఒక సారి దెబ్బ తగిలితే? అందుకు సినిమాలు నాకు చాలా నచ్చుతాయి. లైనులో పడ్డాడు. కానీ లైనులో పడగానే వాడికి, అర్ధం అయ్యింది. అనుకున్నంత తేలిక కాదు భారతదేశంలో ఉన్నటువంటి వ్యక్తులలో, నిద్రపోతున్న వాళ్లని లేపడం. మౌనంగా ఉండడం మేలు అనుకున్నాడు, మౌనం వహించాడు. రెండు సార్లు ప్రమాదం జరిగింది ఆయనకి. అంత పెద్ద యాక్సిడెంట్ అయినా, ఆయన నోరు విప్పలేదు. డాక్టర్లకి అది పెద్ద ఆశ్చర్యం. యాక్సిడెంట్ అయ్యింది, నోరు విప్పడు. చివరి క్షణం వరకు నోరు విప్పడు. కానీ అతను మనసులో ఒక మాట ఎప్పుడు చెపుతూ ఉండేవాడు. ఒకే ఒకసారి నేను నోరు విప్పుతాను, ప్రపంచం అంతా వింటుంది. మరి ఆ సమయం ఎప్పుడు వస్తుందో చూద్దాము. ఆ మెహర్‌బాబా ఎవరు శివాజీ. శివాజీ ఎవరు? సమర్థ సద్గురు రామదాస శిష్యుడు. సమర్థ గురు రామదాసు ఎవరు? రామకృష్ణపరమహంస. ఇంతకీ మీరు ఏ గురువుని వేరు చేస్తారు మీరు? ఏ గురువు శిష్యులు మీరు? ఏ గురువు శిష్యులైనా మీరు అందరి గురువుల శిష్యులు అవుతారు. అంతే కదా. లింకు అర్థం అవుతోంది కదా. మరి ఈ రామకృష్ణ పరమహంస శిష్యుడైనటువంటి వివేకానంద అరవిందోకి చెప్పాడు. కానీ ఇదంతా దేనికి చెప్తున్నాను. ఈ రామకృష్ణపరమహంస ఈ దేవతా శక్తులని అక్కడ పెట్టాక మెహర్‌బాబాని ఉపయోగించుకుందామంటే, మెహర్ బాబా ఏమన్నాడంటే నా వల్ల కూడా ఏమీ అవడం లేదు. నేను కూడా మనుషులకు ఏమీ చెప్పలేకపోతున్నాను. అయితే ఒక పని చేయి. 12 రాశి చక్రాలు ఉన్నాయి కదా. ఆ 12 రాశి చక్రాలు 12 స్త్రీల మీద ఆరోపణ చేయించాలి. ఆ ద్వాదశి రాశి చక్రంతో కాలాన్ని నువ్వు మార్చగలవేమో చూడు. ఆ మహాకాలుడిని కనక మార్చగలిగితే కాలాన్ని మార్చితే, మనుషులు మారతారేమో. సరే ఆయన పని ఆయన చేసాడు. మెహర్ బాబా జీవిత చరిత్ర ఇప్పుడు నేను చెప్పలేను కానీ, అది చాలా అద్భుతమైన జీవిత చరిత్ర. ఈ దృష్టికోణంతో చదవండి. ఇప్పుడు రామకృష్ణ పరమహంసకి ఒక బెంగ పట్టుకుంది. నేనేమో ఇక్కడ దేవతా శక్తులను పెట్టేసాను. వాటికి ఆహారం కావాలి. ఎవరు పెడతారు? రూపాయి పావలా ఇచ్చి వైతరిణి దాటించేటటువంటి ప్రబుద్ధులున్న కాలంలో దేవతలకు ఆహారం ఎవరు పెడతారు? యజ్ఞ విధానం చేస్తే తప్ప దేవతలకు ఆహారం రాదు. అంచేత రామకృష్ణ పరమహంస ఏమన్నాడంటే, ఎవరూ చేయగలిగింది ఏమీ లేదు. నేనే కిందకు వస్తాను. కిందకు వచ్చి ప్రపంచానికి ఈ యజ్ఞ విద్య అందచేస్తాను. ఆ యజ్ఞ విద్య ద్వారానే మళ్లీ నేను వీలైతే వేద వాఙ్మయాన్ని ప్రపంచానికి అందిస్తాను అనేటటువంటి నిర్ణయం తీసుకుని పుట్టాడు. ఆయన తల్లికి వచ్చినటువంటి 9 కలలు, అవి మీరు చదువుకోండి. యజ్ఞవిద్యను తీసుకొచ్చాడు. యజ్ఞవిద్యలో ఉన్న పరాకాష్ఠ, అశ్వమేధ యజ్ఞం వరకూ తీసుకు వచ్చేసాడు. తీసుకువచ్చే లోపలే, కొన్ని విశేష కారణాల వల్ల ఆయన శరీరం వదిలేయవలసి వచ్చింది. కానీ వదిలేసే లోపలే ఆయన అదృష్టం ఏమిటంటే ఆయన ఏ స్వప్నం అయితే చూసాడో, భారతదేశ స్వాతంత్ర్యాన్ని ఆయన కళ్లారా చూసాడేమో అని అనుకున్నాడు. కదా! ఈ విధంగా ఇక్కడ శ్రీరామశర్మ ఆచార్య రూపంలో ఆ ఏకైక వీరుడికి మెల్లిమెల్లిగా ఇతరుల వ్యక్తుల సహాయం దొరకడం లభించింది. ఏ లక్ష్యానికి? పృథ్విపై స్వర్గావతరణ, వేదమయ జీవితానికి శాంతి, సమృద్ధి, సుఖము. అప్పుడు ఆయన ఒక్కడే ఇప్పుడు ఈ గురుపరంపర అంతా. ఇది వస్తూ వుంటే షిరిడి సాయి, రామకృష్ణ పరమహంస, ఇద్దరూ కలిసి వాళ్ల గురువుకి ఒక విశేషమైన సందేశం పంపించారు. నమ్మకం పోయింది మనుషులకి, శ్రద్ధ పోయింది. నమ్మకం ఉంది అని నటిస్తున్నారు తప్ప, పరిపూర్ణమైనటువంటి విశ్వాసము పోయింది. ఈ విశ్వాస రాహిత్యము వాళ్లకి ఎంత చెప్పినా బుర్రకి ఎక్కడం లేదు అంటే అక్కడ ఒక అత్యవసరమైన ప్లాను తయారు చేసారు. ఎవరు? షంబలాలో ఉన్నటువంటి పరమగురువులు. సీక్రెట్ డాక్ట్రిన్ పుస్తకం బాగా చదవండి అర్థం అవుతుంది. అప్పుడు దాదా గురుదేవ, గురువు గారి గురువు గారు, అయనే సర్వేశ్వనాందజీ. ఆయనని అడిగేరు ఏమి చేయాలి. నమ్మకం లేదు వీళ్లకి. నమ్మకం లేని వాళ్లతో ఏమి చేయిద్దాం. అప్పుడు నమ్మకం లేనటువంటి ఒక ఎక్సర్‌సైజ్ అభివృద్ధి చేద్దాము. ఇంక ఆ ఎక్సర్‌సైజు చేస్తే చాలు. నీకు నమ్మకం ఉన్నా లేకపోయినా, చేయి ఇలా ఊపితే, నీ మజిల్ అభివృద్ధి చెందుతుందో, అలాగే ఒక విశేషమైన యోగ సాధన తయారు చేసారు క్రియాయోగము అని. శ్వాస మీద మాత్రమే అధారపడి ఉంటుంది. రోజుకి 144 సార్లు ఈ శ్వాస ప్రక్రియ చేస్తే ఒక సంవత్సరంలో మీరు పొందవలసిన ఆత్మిక ప్రగతి ఆటోమేటిగ్ గా వచ్చేస్తుంది. అలాంటి టెక్నిక్ ఆయన అభివృద్ధి చేసాడు. క్రియాయోగంలో ఆ గురు పరంపర గ్రూప్ లహరి మహాశయ, పరమహంస యోగానంద, అంటే అక్కడ మీకు నమ్మకం ఉందా లేదా, భగవంతుడు ఉన్నాడా లేడా? ఒక ఎక్సర్‌సైజులా చేసుకోండి. అది క్రియ మాత్రమే. క్రియా యోగం చేసుకో. ఆధ్యాత్మిక శక్తులన్ని వస్తాయి. ఆ క్రియాయోగం "పురాణ పురుష లహరి మహాశయ" అనే పుస్తకం చదవండి. అదీ గాక పరమహంస యోగానంద రాసినటువంటి "ఆటోబయోగ్రఫి ఆఫ్ ఏ యోగి" అనే పుస్తకం చదవండి. అది ఒక విధానం డవలప్ చేసాడు. ఎలాగ గురువులందరు ఒక చోటకి చేరుతున్నారో అది అర్థం చేసుకోండి. ఇప్పుడు మన మీద భాధ్యత ఏమిటంటే, ఈ శిష్యులందరిని ఒక చోటకి చేర్చాలి. వాళ్లు కొట్టుకు చస్తున్నారు. పెద్ద బాధ ఏమిటి అంటే వాళ్లైతే ఒకళ్ల సలహాలు ఒకళ్లు సంప్రదించుకుని తయారు చేసేస్తున్నారు. రామకృష్ణా మిషన్ వాళ్లు

శ్రీరామశర్మ ఆచార్యతో కలవరు. కబీరు పడిన వాళ్లకి సమర్థ రామదాసుతో పడదు. మరి మనకి ఈ జ్ఞానం అర్థం అయ్యాక, మన బాధ్యత కాదా వాళ్లని కలపడానికి. దాని కోసం మన ఈ జీవితాన్ని ఇవ్వలేమా? మీరు ఆలోచించుకోండి. చిన్న వాళ్లని పెద్ద వాళ్లని ఎందుకు ఇంత స్పష్టంగా అడుగుతున్నాను? అంటే మీకు నేను చెప్పింది అర్థం అయ్యి ఉంటే వాళ్లు వందలాది సంవత్సరముల నుండి అమరులు అయినటువంటి వాళ్లు. ఇచ్ఛామాత్రం చేత వాళ్లకి కావలసినన్ని సృష్టించుకునేటటువంటి వారు, ఇంత కష్టపడుతూ ఉంటే? వాళ్లు ఎందుకు భూమి మీదకి దిగి రావడం? ఏమిటి అవసరం వాళ్లకి? భూమి స్వర్గంగా మారకపోతే ఏం? ఏమవుతుంది రామకృష్ణ పరమహంసకి? ఏమి అవదు. ప్రేమ అంతే. మరి అంత ప్రేమమూర్తులు అన్ని వందల వేల ఏళ్ల సంవత్సరాలనుంచి మన కోసం కష్టపడుతూ ఉంటే మన జీవితం యొక్క చరమాంకానికి వచ్చేసాము. ఇంక మనం పొందేది ఏమీ లేదు. మనము పొందే సుఖాలు లేవు. అనిపిస్తోంది మీకు ఏవో సుఖాలు పొందాలని. మరి అది ఏమీ లేనప్పుడు దీనికి మనము ఏమి చేయగలము? అదే మన సంకల్పం అని చెప్పేను నేను. ఈ మూడు సంకల్పాలు మనం కూడా తీసుకుందాం ఆ గురువులది. దాని గురించి ఆలోచిద్దాం. ఇంక మిగితావి పక్కకు పెట్టండి. మీ పిల్లలు ఏమై పోతున్నారో వాళ్లు ఏమవుతారు? వాళ్లు బాగానే ఉంటారు. మీరు ఇంత అద్భుతమైన కార్యక్రమంలో పాలు పంచుకుంటున్నప్పుడు మనకి ఏమౌతుంది? ఏమీ అవదు. ఆ మాత్రం నమ్మకం లేదా? అంచేత ఆ ప్రణాళిక అభివృద్ధి చేసారు. లహిరీ మహాశయ, పరమహంస యోగానంద. అలాగే యుక్తేశ్వర్ గిరి ఒక పుస్తకం రాసాడు. "ద హోలీ సైన్స్ " అని. ఆ పుస్తకం చదవండి. చెప్తున్నాను కదా మీరు సిలబస్ అంతా అర్థం చేసుకుని, నన్ను మీరు ఎలా ఉపయోగించుకోగలరు అని మీరు ప్రణాళిక వేసుకోవాలి. నేను ఏమి చెప్పగలనో చెప్తున్నాను మీకు. దాంట్లో మీరు ఏమి నేర్చుకోదలచుకున్నారో ఎక్కడ నేర్చుకోదలచుకున్నారు, ఏ ఊరిలో నేర్చుకోదలచుకున్నారు మీ ఇష్టం అది. ఇది ఇలా జరుగుతూ ఉంటే మెల్లిగా భారతదేశం స్వాతంత్ర్యం అయ్యే తరుణంలో, మహాత్మాగాంధికి ఇటు లహిరి మహాశయ ద్వారా, పరమహంస యోగానంద ద్వారా అందచేసినటువంటి క్రియాయోగం లభించింది. గాంధీ నిజానికి థియోసఫిస్టు. థియోసఫి అంటే ఎవరు? బ్లావెట్స్కీ శిష్యుడు స్వయముగా పతంజలి యోగ సూత్రాలు బాగా అధ్యయనం చేసిన వాడు. పతంజలి యోగ సూత్రాలలో ఒక నియమాన్ని పట్టుకున్నాడు. అహింస. కేవలం ఆ నియమంతో భారతదేశానికి స్వతంత్ర్యం తెచ్చి పెట్టేసాడు. ఆ పతంజలి యోగ సూత్రాలు మిమ్మల్ని చదవమంటున్నాను. భారతదేశం యొక్క ఈ స్వాతంత్ర్యానికి మీరు సవ్యమైన రూపకల్పన చేయదలుచుకుంటే చదవండి. మీ పిల్లల చేత చదివించండి. చదవకుండా ఏమీ చేయకుండా రాదు. ఉత్తనే నేను చెక్క భజన చేస్తూ కూర్చుంటాను అంటే ఏమీ రాదు. రూపాయి పావలా ఇచ్చి వైతరణి నది దాటుతున్నట్టే ఉంటుంది. అంచేత కొంచెం సాహసం చూపించండి. కొంచెం ధైర్యం చూపించండి. ఈ గాంధీ ఉపాసినీ బాబా దగ్గరకు వచ్చాడు. 1926 ఆ ప్రాంతాలలో. భారతదేశానికి స్వాతంత్ర్యానికి ఇంకా సమయం రాలేదు. ఒక 3 నెలలు నువ్వు నాతో ఉండిపో. నేను కూడా దాని కోసం ప్రయత్నం చేస్తున్నాను అని తనను తాను కటకటాల్లో బంధించేసుకున్నాడు. ఎవరు? ఉపాసినీ బాబా? మీరు చూడండి ఎంత అద్భుతమైన ఆధ్యాత్మికమైన ప్రయోగాలు జరిగేయో. ఆ కటకటాలు చూసినా అర్థం కావడం లేదు. సంపూర్ణమైనటువంటి స్వాతంత్ర్యం పొందినటువంటి వ్యక్తి, షిరిడి సాయి ద్వారా స్టాంపు వేయించుకున్న వ్యక్తి, ఉపాసిని బాబా. నువ్వు నాతో సమానమైనటువంటి వాడివే. ఆయన కేవలం భారత దేశానికి స్వాతంత్ర్యం రావడం కొరకు, కటకటాల మధ్య బందీ అయిపోయాడు. గోదావరీ మాతని, జనవరీ సంక్రాతి నాడు తన పక్కన ఆ జైలులో పెట్టేసుకునే వాడు. సింబాలిక్ ఇదంతా కూడా. మీరు పతంజలి యోగ సూత్రాలు యొక్క విభూది పాదం చదివితే అర్థం అవుతుంది. ఇలాంటి టెక్నిక్స్ తెలుసుకుని మీరు ఎలాంటి ఫలితాలు పొందవచ్చో. ఆ కటకటాలు చూస్తే మీకు ఏమీ అర్థం కాదే? ఆ కటకటాలకు దండం పెట్టి వచ్చేస్తారు. కేవలం 15 నిమిషాలు అక్కడ కూర్చున్నాను. ఏడుపు వచ్చేసింది. ఇంత కష్టపడ్డాడా అని. తండ్రి పడ్డ కష్టం పిల్లలకు తెలియదు కదా? అందులో వాళ్లు పడే కష్టాలు అసలు తెలియదు. ఎంచేత అంటే వాళ్లు కష్టపడుతున్నా కూడా, నాకేమీ కష్టం లేదు, మీ పనులు మీరు చేసుకోండి అనే రకాలు. గాంధీ వస్తే మూడు నెలలు నువ్వు నాతో ఉండు నాయనా, ఎలా రావాలో భారతదేశానికి స్వాతంత్రం అంటే నాకు 3 గంటలు సమయం లేదు అన్నటువంటి వ్యక్తి, 22 ఏళ్లు ఆగవలసి వచ్చింది భారతదేశం కోసం. మరి 3 నెలలు అక్కడ ఉండి ఉంటే? మీలాగే, ఇలా ఉంది బాబు, ఇది నేర్చుకోండి అంటే ఏమో నాకు ఏమి తెలుసు? మీరు నేర్చుకుంటారో, ఇంటికి వెళ్లిన తరువాత మర్చిపోతారో? గాంధీ చేసింది అంతే. మర్చిపోకండి అందుకూ ఈ ఉదాహరణ అంతా చెప్పేది. అదే 1926 ప్రాంతాలలో శ్రీరామశర్మ గురుదేవులకు ఒక విచిత్రమైనటువంటి భాధ్యత అప్పచెప్పారు షంబాలా లో ఉన్నవారు. మేడమ్ ఎనిబిసెంట్ ఒక అద్భుతమైన ప్రయోగం చేసింది. బుద్ధుడి యొక్క ఆత్మను భూమి మీద దింపడానికి ప్రయత్నం చేసారు. ఒక వ్యక్తిని ఎన్నుకున్నారు. 16 ఏళ్లపాటు ఆయనకి ట్రైనింగ్ ఇచ్చారు. జిడ్డుకృష్ణ మూర్తి అనేటటువంటి మహానుభావుడికి ట్రైనింగ్ ఇచ్చారు. స్విట్జర్లాండులో ఒక మీటింగ్ పెట్టారు. ఎనిబిసెంట్ స్పీచ్ ఇచ్చేసింది. అన్న క్షణం జిడ్డు కృష్ణమూర్తి లేచి నుంచోవాలి. లేచి నుంచుని ఏమని చెప్పాలి? నేను పక్కకు తప్పుకుంటున్నా, నా శరీరంలోకి మైత్రేయుడి యొక్క ఆత్మ, బుద్ధుడి యొక్క ఆత్మ, కల్కి అవతారం

యొక్క ఆత్మ ప్రవేశిస్తుంది. అది ఆ ముక్క అనే  క్షణంలో పిరికి వాడయి పోయాడు. ఏ గురువు లేడు అన్నాడు. మాకు అసలు గురువే లేడు అన్నాడు. నేను ఏ గురువును నమ్మను అన్నాడు. చూడండి అసలు ఆ గురువుల యొక్క బాధ. మీరు ఎంత నిశ్చింతగా ఎందుకు పనికి రానటువంటి జీవితాల్ని ఎంత ప్రేమ పెట్టుకుని జీవిస్తున్నారో. కొంచెం సాహసించలేరా? దానికి కావలసినటువంటి వాతావరణం మీరు తయారు చేసుకోలేరా? నేర్చుకోలేరా ఈ విద్యను. ఆ ప్రయోగం చేయలేను అని తెలిసింది ఉపాసిని బాబాకి. తక్షణం రామకృష్ణ పరమహంసను కాంటాక్ట్ చేసాడు. ఇప్పుడు రామకృష్ణ పరమహంస ఏ శరీరంలో ఉన్నాడు. 14ఏళ్ల బాలుడిగా ఉన్నాడు (శ్రీరామశర్మ ఆచార్య). తక్షణం గురువులు కాంటాక్ట్ చేసారు. అయిపోయింది. ఒక ప్రయోగం ఫెయిల్ అయిపోయింది. మానవులు వినలేదు. కానీ నిరాశ చెందరు వాళ్లు. తక్షణం గురువు గారి, గురువుగారిని కాంటాక్ట్ చేసారు. ఆయనతో అన్నారు, ఇచ్చేయి ఈయనకు గాయత్రి మంత్రదీక్ష, వేసేయి వాయింపుడు. ఎన్ని సంవత్సరాలు వాయింపుడు వేసారు? 24 సంవత్సరాల పాటు, గోసంస్కారిత ఆహారంతో, రోజుకు ఎనిమిది గంటల పాటు గాయత్రి మంత్రజపం చేస్తూ స్వాతంత్ర్య సంగ్రామంలో పనులు చేస్తూ, నీ కుటుంబం చూసుకుంటూ, పేపర్లు చూసుకుంటూ, ఇన్ని పనులు చేసుకో అన్నారు. ఆయన ఏమీ చెక్కుచెదరకుండా ఒప్పుకున్నాడు. వ్యక్తి 14 ఏళ్ల బాలుడు. మీరు ఏమిటో ఇంత గాభరా పడిపోతారు, 3, 4 గంటలు చేసుకోమంటే. అలాంటి గురువుల శిష్యులము మనము. లేకుంటే ఇక్కడ కలిసి షిరిడి లాంటి ప్రదేశంలో వాళ్లగురించి మాట్లాడుకోము కదా. ఉపాసిని బాబా ఇక్కడ రెడీగా ఉన్నాడు. షిరిడి సాయి కూడా చెప్పాడు. రైట్ అన్నాడు. ఆడవేషం వేసేసాడు. బట్టలు కట్టుకున్నాడు, స్త్రీలాగా. ఒక విశేషమైన అనుష్టానం చేసి సూర్యుడుని పెళ్లి చేస్కున్నాడు. సాకోరిలో ఉపాసిని బాబా ఫొటోలు చూడండి. సూర్యుడిని పెళ్లి చేసుకోవడం అంటే ఆ జీవాత్మ ఆత్మని పెళ్లి చేసుకోవడమే కదా. తులసీ దాసు దగ్గరకి మీరా బాయి వెళ్లింది ఒకసారి. తులసీదాసు ఫోజు కొట్టాడు. నేను అడవాళ్లను చూడను అన్నాడు. ఇక్కడ కూడా ఫోజ్ కొట్టాడు షిరిడి సాయి. ఏమని? చావడీలోకి రాకూడదు అని. ఉపాసిని బాబా రెడీగా ఉన్నాడు అక్కడ. మా వాళ్లని అలా అంటావా? నేను మగవాళ్లని రానివ్వను. ఆ లింకు అర్దం చేసుకోండి. ఆ గురువుల మధ్య ఉన్నటువంటి ఆ ప్రేమ, సఖ్యత, ప్రతీ చిన్నది వాళ్లు గమనిస్తారు తప్ప, మీరు వస్తే వచ్చారులే, మీరు వాళ్ల పిల్లలే. కానీ మనం వాళ్ల సంతతిగా జీవించడం లేదు. కొంచెం ఆర్తి పెంచుకోండి. అవగాహన చేసుకోండి. ఈ లింకంతా చెపితే తప్ప మీకు అర్థం కాదు. ఇక్కడ ఏం చేసాడు ఆయన. విశేషమైన అనుష్టాన పరంపరతో జీవాత్మ, పరమాత్మ కలయిక చేసేసిన తరువాత, శ్రీరామ శర్మ ఆచార్యకి సులభం అయిపోయింది అక్కడ. ఇది సులభం అయింతరువాత, ఇంకొక అనుమానం వచ్చింది వాళ్లకి. ఇంతకీ గాయత్రీ దేవిని ఏ స్వరూపంతో దింపాలి. పంచముఖీ స్వరూపంగా దింపాలి అంటే ఈ మనుషులకు, 5 కోశాలు ఉండాలి. వీరికి ఆసలు భౌతిక కోశమే పనిచేయడం లేదు. భౌతికశరీరంలో ఆసనాలు సరిగ్గా వేయలేడు. మిగితావి ఎక్కడ నుంచి వేస్తాడు. అంచేత గాయత్రీని ఏం చేయాలి? 5 ముఖాలు లాభం లేదు వీడికి. ఒక ముఖమే ఉండాలి. మరి ఈ ఒక ముఖమే ఉండేదానికి ఎలాంటి రూపకల్పన చేయాలి అని తర్జనభర్జన పడుతూ ఉంటే, నేను చెప్తాను మీకు, సూర్యనారాయణుడికి యొక్క గాయత్రి శక్తి ఎలా ఉంటుందో, అని చెప్పి కన్యాకుమారిగా మార్చాడు. ఏకముఖి దేవతగా ఇక్కడ ఉన్నటువంటి ముఖాన్ని గురువుగారి యొక్క ఏకముఖి గాయత్రిని చూస్తే మీకు అర్దం అవుతుంది. ఉపాసిని బాబాకి, శ్రీరామ శర్మ ఆచార్యకి మధ్యన ఉన్న లింకు. కానీ ఇక్కడ ఎవరు గొప్ప అనే ప్రశ్న తీసుకురావద్దు. ఉపాసిని బాబా గొప్ప అనకండి. అక్కడ పోస్టులో ఉన్నాడు సీనియర్‌గా. అప్పటికి ఉపాసిని బాబా, సాధన పూర్తి అయింది. శ్రీరామశర్మ ఆచార్య 14  ఏళ్ల బాలకుడే. ఏకముఖి గాయత్రిగా ప్రపంచానికి గాయత్రి మంత్రాన్ని అందచేయడానికి, సరంజామాని సిద్ధం చేసుకున్నాడు. ఇదంతా ఇలా జరుగుతూ ఉంటే షిరిడి సాయికి ఒక సమస్య వచ్చింది. ఏంటది? ఏ ప్రణాళిక కోసం అయితే మొత్తం గురువులు ప్రయత్నంచేస్తున్నారో, హిందూత్వము, క్రిస్టియానిటి, ముస్లీమ్ రెలీజియన్ కలిసిపోవాలని, దానికి కావలసిన వాతావరణం ఏర్పడడం లేదు. మరి ఏం చేయాలి? వీళ్లందరిలోకీ, సీనియర్‌గా కొంచెం అనుభవం ఉన్నవాడు షిరిడిసాయి. గురువులలో అనుభవం తప్ప మిగితా వాటిల్లో అందరూ సమానమే. అంచేత షిరిడి సాయి ఏం చేసాడంటే కరెక్ట్ ముహూర్తం చూసుకుని, నువ్వు పైకి వచ్చేయి, ఆయన ఏ ముహూర్తం చూసుకున్నాడు. విజయదశమి ముహూర్తం చూసుకున్నాడు. పైకి వెళ్లిపోయిన తరువాత వాళ్లు ఏమి చెప్పారంటే, నువ్వు చేసినటువంటి సాధన, తెలుస్తుందో తెలియదో కానీ, షిరిడిలో నువ్వు చేసినటువంటి సాధన మనుషులకు అవగాహన ఆయినా అవకపోయినా, నీకు వచ్చేటటువంటి ఆకర్షణ అక్కడ ఉంచు. చాలా చిత్రంగా వాళ్లు మోసగిస్తూఉంటారు గురువులు. పిల్లవాడికి చదువుమీద శ్రద్ధ లేదు. తండ్రి కోరిక ఏంటంటే వాడు 10 వ క్లాసులో పాసవ్వాలని. అంచేత ఏం చెప్తాడు? సైకిల్ కొనిస్తాను అంటాడు. వాడు సైకిల్ కోసం చదువుతాడు. దేని కోసం చదివినా పాసవుతాడు కదా. పాసయితే పాసయిన లాభాలు వస్తాయి కదా. అంచేత ఈ షిరిడి సాయిని చాలా తొందర చేసారు. షిరిడి సాయి యొక్క చివరి ఎనిమిది సంవత్సరాలు చదివితే మీరు అర్థం అవుతుంది. ఈ గందరగోళం అంతా అప్పుడే చేసాడు. ద్వారకామాయి స్థాపించాడు. ద్వారకామాయి అనేది మన కడుపు. బొజ్జ (మణిపూరక చక్రం). ఇక్కడ ఒక తిరగలి ఉంటుంది. తిరగలి ఏం చేస్తుంది. అరగదీస్తూ ఉంటుంది. మనకు

ఉన్న డైజెస్టివ్ పదార్థాలన్నింటిని కూడా పూర్తిగా అరగదీస్తూ ఉంటుంది. ఇంకా ఏముంది అక్కడ. స్నానం చేసేటటువంటి రాయి ఉంది. సాదిష్టాన చక్రం కూడా అక్కడే ఉంది కదా. ఇంకా ఏముంది అక్కడ. అగ్ని వుంది. పొయ్యి ఉంది. జఠరాగ్ని.
"అహంవైశ్వానరో భూత్వా ప్రాణినాం దేహమాశ్రిత: ప్రాణాపాన సమాయుక్త పచామ్యన్నం చతుర్విధం"

బీజారోపణ చేసాడు అక్కడ. అక్కడ 60 సంవత్సరాలు కదలకుండా కూర్చున్నాడు. దాన్ని స్థాపించాడు. కాన్‌సంట్రేట్ చేసాడు. అంచేత స్టమక్ ట్రబుల్స్ అవీ వుంటే, మీరు ఎక్కడ కూర్చోవాలి, ద్వారకామాయిలో కూర్చోవాలి. ఆ చక్రాలకు సంబంధించిన రోగాలు ఉంటే, అంటే ఇంక స్పెషలైజేషన్ టెక్నిక్స్ పెరుగుతాయి. ఇది తెలిసినవాడు ఎప్పుడైనా వచ్చి చెప్తే తెలిసినా, తెలియకపోయినా, మీరు వెళతారుగా ద్వారకామాయికి. దానికి వచ్చే ఫలితాలు వస్తాయి. కానీ రాబోయేటటువంటి రోజులలో షిరిడి సంస్థాన్, షిరిడి చరిత్ర ఒక అద్భుతమైన సానిటోరియమ్‌గా రూపొందుంతుంది. రోగనివారణ కేంద్రంగా రూపొందుతుంది. అలా లోపలికి వెళతారు. బయటకి వచ్చేసరికి అలా రోగం తగ్గిపోతుంది. ప్రెడిక్షన్ చెప్తున్నాను నేను. జరిగేది అదే షిరిడిలో. కానీ మీలాంటి వాళ్లు పంజుకోవాలి. తెలియాలి కదా అసలు ఎక్కడ ఏం చేయాలో. దానికి తగిన సాధన చేయాలి. డాక్టరు ఉండాలి మీకు చెప్పడానికి. ఎవడిని ఎక్కడికి పంపించాలో, మరి దానికి మీరు భాధ్యత తీసుకోగలరా? నేర్చుకోగలరా? లేదండి మేము ఫారిన్ వెళ్లి అడుక్కుతినే చదువు చదవాలి అంటారా? మీరు ఏం చేస్తారో కానీ, అది నేర్చుకునే వాళ్లెవరయినా ఉంటే నన్ను మీ దగ్గరకొచ్చి నేర్పమంటే నేర్పుతాను. మీరు నా దగ్గర కొచ్చి నేర్చుకుంటాను అంటే చాలా ఆనందిస్తాను. ఖచ్చితంగా షిరిడి ఎంత అద్భుతమైన స్థలంగా రూపొందుతుంది రాబోయే రోజులలో అంటే, రోగంతో వస్తాడు, అలా తిరుగుతాడు, బయటకి వచ్చేసరికి రోగం తగ్గిపోతుంది. అలాంటి శక్తి ఆయన అక్కడ స్థాపించి ఉన్నాడు. ఉపయోగించుకునే నాధుడు లేడు. చెప్పేవాడు లేడు. ఇంకొక ప్రమాదం కూడా ఉంది. మరి ఆ ప్రమాదమే జరిగితే గురువులు ఏం చేస్తారో నాకు తెలియదు. అసలు దాన్ని పడగొట్టేసారు అనుకోండి పిచ్చివాళ్లు, దేన్ని ముట్టుకోవాలో, దేన్ని ముట్టుకోకూడదో తెలియదు కదా. ఆ ప్రమాదం కూడా ఉంది. ఎవరూ ఏమి చేయలేరు. మీరు ఇంత తెలిసిన వారు దాని గురించి ఏమీ సాధన చేయకుండా, నేర్చుకోకుండా నిద్ర పోతూ ఉంటే రేపు ఆ ప్రమాదంకూడా జరుగుతుంది. మీరు ఉన్నారు కదా మాస్టారుగారు, నేను ఒక్కడిని ఏమి చేయగలను. మీరే వినకపోతే ఇంక ఎవరు వింటారు నా మాట. నేను బయటవాళ్లకి చెప్తే నాలుగు రాళ్లు వేస్తారు. కొట్టించుకోవడానికి నేను షిరిడి సాయిని కాదు, మెహర్‌బాబాని కాదు. ఎప్పుడూ ఏ విధంగానూ కష్టపడదలచుకోలేదు. అంచేత ద్వారకామాయి ఏం చెప్తుంది. స్వాదిష్టాన చక్రము, మణిపూరకచక్రము. అక్కడ నుంచి మధ్య మధ్యన చావడికి వెళ్లే వారు. చావడి ఎంత దూరంలో ఉంది. దానిని బట్టి ఊహించుకోవచ్చు అదేంటో. అది మూలాధార చక్రానికి ప్రతీక. ఆ మూలాధార చక్రానికి వెళ్లి ఆయన నిద్ర పోయేవాడు ప్రతీరోజు. రోజు విడిచి రోజు చావడిలో నిద్రపోయేవాడు. ఆ మూలాధార చక్రంలో కుండలిని శక్తి యొక్క జాగరణ, చావడిలో జరుగుతుంది. కుండలిని శక్తి స్త్రీలలో పురుషుల కంటే ఎక్కువ వుంటుంది కనక, స్త్రీలు అక్కడకి వెళితే ఆ శక్తి ఎక్కువైతే వాళ్లు చికాకులు పడతారు కనక, వద్దన్నారు కానీ, మీ మీద అగౌరవంతో వద్దనలేదు. మీరు సెన్సిటివ్ పీపుల్ కనక, సృష్టికి, ప్రతిసృష్టి చేయగలిగే దమ్ము ఉంది కానీ, పురుషులకి లేదు. అది మూలాధార చక్రం. అంచేత ఏదో ఉపాసిని బాబా, షిరిడి సాయి బాబా - - - - ఎవరికి ఏది తెలుసో, అది తెలుసు. ఏం చేయాలో అది తెలుసు. ఎక్కడ పెట్టాలో అక్కడ పెట్టాడు వాళ్లని. ఇంక అక్కడ నుంచి శ్వాస పైకి వెళుతుంది. మూలాధార చక్రము నుంచి పైకి వెళుతుంది. ఆ పైకి వెళ్లేటటువ,టి మార్గంలో మూడు రకాలైనటువంటి నాడులు వస్తాయి. వజ్రిణి, చిత్రిణి. ఆ మూడు రకాల నాడులలో ప్రవహించేటటువంటి నల్లరంగు కరణము చివి ద్వారా వెళుతుంది. దానికి శ్వాస కరణము అని పేరు పెట్టారు. విశేషమైన కుండలిని జాగరణ చేసినప్పుడు, దాన్ని ఉపయోగించుకోవచ్చు. ఇంకాస్త పైకి వెళితే "లెండీ వనము" వస్తుంది. సమాధి తరువాత వస్తుంది. లెండి వనానికి సమాధికి మధ్యన ఏముంది. గురుస్థానం ఉంది. మనందరికి గురుస్థానము. అంచేత ఆ గురుస్థానం దగ్గర మానసిక ఆందోళనలు ఉన్నవారు, ఒక స్థిరత్వం లేనటువంటి వారు, ఎక్కువ లాభం పొందుతారు. అది ఆజ్ఞాచక్ర స్థానం. లెండి వనం దగ్గరకు వెళితే అది మూలాధారం, సహస్రారం రెండింటికి సంబంధించినటువంటిది. లింకు ఉంటుంది. నంద దీపం. ఈ రెండింటిని కలిపేటటువంటి విశుద్ధి చక్రం. వీటన్నింటిని కలిపేటటువంటి ఆ సమాధి స్థితి మొత్తం మానవ శరీరాన్ని భూమి మీద పరిచేసాడు షిరిడి సాయి. నేను లేకపోయినా, నా సమాధి మాట్లాడు తుంది అనడంలో ఉద్దేశ్యం ఏమిటంటే నా శక్తిని నింపేసాను అక్కడ. ఉపయోగించుకోగలిగితే ఉపయోగించుకో. ఇది ఇలా ఆయన తయారు చేస్తూ ఉంటే, మరి ఉపాసిని బాబా ఏమి చేయాలి. గురువులు ఎప్పుడు రిపీట్ చేయరు. అంచేత ఉపాసిని బాబా ఏం చేసాడు అంటే మానవశరీరానికి, కావలసినటువంటి, భౌతిక శరీరానికి కావలసినది షిరిడి సాయి చేస్తే, సూక్ష్మ శరీరానికి కావలసిన శక్తి, సూక్ష్మ శరీరము, ఆ స్త్రీ శక్తిని ఆధారం చేసుకున్నాడు. సూక్ష్మ శరీరము, భౌతిక శరీరము, మనము ఆ యోగ విద్య నేర్చుకుంటున్నప్పుడు తెలుస్తుంది. ఆపోజిట్ పోల్స్ రెండూ కలవవు. అంచేత అక్కడ పురుషులను రానివ్వరు. అంచేత పురుషులు గొప్పకాదు, స్త్రీలు గొప్ప కాదు. ఉపాసిని బాబా గొప్ప కాదు, షరిడి సాయి బాబా గొప్ప కాదు. శరీరం గొప్ప. సూక్ష్మ శరీరానికి

ఎలాంటి లక్షణాలు ఉంటాయో, ఆ లక్షణాలను వాళ్లు ఉపయోగించుకున్నారు. అన్నింటికంటే ముఖ్యమైనది ఏమిటంటే ఈ స్త్రీ యొక్క పునర్జాగరణ వంటి మాటకు, మీరు స్త్రీలు అనుకుంటున్నారు. స్త్రీ యొక్క పునర్‌జాగరణ అంటే కుండలిని జాగరణ. అది ఎంత ఎక్కువ జరిగితే, అక్కడ స్త్రీకి ప్రాముఖ్యత పెరుగుతుంది. శివశక్త్యా యుక్తో -- (సౌందర్యలహరి). ఇక్కడ స్త్రీ కాదు ప్రముఖము. స్త్రీ యొక్క గొప్పతనం కాదు. గొప్పతనం ఏమిటి అంటే మానవశరీరంలో ఉన్నటువంటి కుండలిని జాగరణ, ఎంతెంత పెరుగుతుందో అక్కడక్కడ మాతృస్వామ్య వ్యవస్థ వస్తుంది. మాతృదేవతను ఎక్కువగా పూజిస్తారు. లక్ష్మీ-విష్ణువు, సీతారాముడు, ఏ సంస్కృతిలో కుండలిని ప్రాముఖ్యత ఉంటుందో అక్కడ దేవతా శక్తులు పూజింపబడతాయి. అంచేత గురువుల యొక్క కంటిన్యుటీ చెప్పాను. ఇది వ్యాసుడి నుంచి ప్రారంభం అవుతుంది. ఆ కంటిన్యుటి మీకు తెలియకపోతే ఈ ఆధ్యాత్మిక విద్య రాదు.